విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

గురువారం 23 మే 2024 8పేజీలు

చిత్తూరులో ఘనంగా గంగ జాతర

2లో

ఘనంగా ముగిసిన

తాతయ్య గుంట గంగమ్మ జాతర

- మట్టి కోసం పోటీపడ్డ భక్తులు

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : అమ్మవారి విశ్వరూప దర్శనంతో గంగమ్మ జాతర ఘనంగా ముగిసింది.అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు భారీగా తరలివచ్చారు. బంకమట్టి, గడ్డితో తయారు చేసిన అమ్మవారి మృతిక కోసం భక్తులు పోటి పడ్డారు.తిరుపతి తాతయ్యగుంట గంగమ్మ జాతర బుధవారం ఉదయం ఘనంగా ముగిసింది.అమ్మవారి విశ్వరూప దర్శనంతో తుది ఘట్టం పూర్తయ్యింది. ఆలయ అధికారులు తొలుత గంగమ్మ ఆలయంలో స్తంభానికి అర్చకులు విశ్వరూప ధారణ

2లో

కౌంటింగ్ విధులు కేటాయించిన అధికారులు

బాధ్యతగా పనిచేయాలి

కౌంటింగ్ ప్రక్రియలో కౌంటింగ్ సూపర్వైజర్, అసిస్టెంట్, మైక్రో అబ్జర్వర్ల పాత్ర ముఖ్యమైనది

- కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ప్రవీణ్ కుమార్

విశాలాంధ్ర - తిరుపతి: సార్వత్రిక ఎన్నికలు - 2024 ప్రక్రియలో భాగంగా జూన్ 4వ తేదీన నిర్వహించే కౌంటింగ్ నందు ఆయా నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారులు, కౌంటింగ్ సూపర్వైజర్లు, కౌంటింగ్ సహాయకులు, మైక్రో అబ్జర్వర్లు కీలక పాత్ర పోషించాలని కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక ఎస్వీ యూనివర్సిటీలోని శ్రీనివాస ఆడిటోరియం నందు ఆయా నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు, ఎఆర్ఓలు, కౌంటింగ్

2లో

ఏపీ సీఎంతో...

సత్సంబంధాలు కొనసాగిస్తాం

- తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి

- వార్త మెయిన్‌లో

మూగజీవుల సంరక్షణకు

ప్రత్యేక నోడల్ అధికారి నియామకం

- జిల్లా ఎస్పీ మణికంఠ చందోల్

విశాలాంధ్ర- చిత్తూరు :గౌరవ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు వారి ఆదేశముల మేరకు పశువుల, జంతువుల సంరక్షణ చట్టాల అమలుకు చిత్తూరు జిల్లాకు నోడల్ అధికారి నియామకం చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ మణికంఠ చందోల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర హై కోర్టు ఉత్తర్వులు ప్రకారం, ఆంధ్ర ప్రదేశ్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ హరీష్ కుమార్ గుప్తా , చీఫ్ ఆఫీస్ జారీ చేసిన ఆదేశాల ప్రకారం పశువులు, జంతువుల సంరక్షణ చట్టాల నియమావళి అమలకు గాను జిల్లా అడిషనల్ ఎస్పీ అడ్మిన్ ఎస్. ఆరిఫుల్లా ను జిల్లా స్థాయి నోడల్ అధికారి గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు పేర్కొన్నారు.జంతువుల అక్రమ రవాణా , అక్రమ వధ విషయంలో ప్రజలకు ఏవిధమైన సమాచారముగాని, ఏదైనా ఇబ్బంది గాని జరిగినట్లయితే ప్రత్యక్షంగా, ఫోన్ ద్వారా జిల్లా స్థాయి నోడల్ అధికారి ఫోన్ నెంబర్ 9440796701 నకు గానిలేదాపోలీస్వాట్సాప్నెంబర్9440900005 ను సంప్రదించి, పిర్యాదు చేయగలరనిజిల్లా ఎస్పీ ఒక ప్రకటనలో తెలియజేసారు.

హింసకు పాల్పడితే

కఠిన చర్యలు

పోలీసులూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలి

-ఎస్పీ హర్షవర్ధన్ రాజు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: "సార్వత్రిక ఎన్నికల పోలింగ్ ముగిసింది. జూన్ 4న కౌంటింగ్ ప్రారంభమవుతుంది. అదే రోజున ఎన్నికల ఫలితాలు కూడా వెలువడుతాయి. ఈ నేపథ్యంలో ఎక్కడా హింసాత్మక ఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని" జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఆదేశించారు. శ్రీకాళహస్తి డీయస్పీ కార్యాలయంలో బుధవారం ఎస్పీ హర్షవర్ధన్ రాజు మీడియాతో మాట్లాడారు. జూన్ 4న ఫలితాలు వెల్లడయ్యే క్రమంలో హింసాత్మక ఘటనలు, అల్లర్లు చెలరేగే అవకాశం ఉందని తమకు నిఘా వర్గాల సమాచారం ఉందన్నారు. ఫలితాలు వెల్లడైన రోజు నుంచి మరో 10 రోజుల వరకు ఎవరైనా హింసాత్మక ఘటనలకు పాల్పడినా...అల్లర్లను ప్రేరేపించినా చాలా తీవ్రంగా పరిగణించి అదనపు సెక్షన్లు బనాయించి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

2

బ్రహ్మోత్సవాల్లో ఏడో రోజైన గోవిందరాజ స్వామిచంద్రప్రభ వాహనంపై దర్బార్ కృష్ణుడి అలంకారంలో దర్శనమిచ్చారు.

చంద్రప్రభ వాహనంపై దర్బార్ కృష్ణుడి అలంకారంలో

గోవిందరాజస్వామి

తాతయ్య గుంట గంగమ్మ జాతర

(మొదటి పేజీ తరువాయి) చేశారు భక్తులను కటాక్షించే అమ్మావారి వీక్షణ కోసం భక్తులు తెల్లవారు జామునుంచే ఆలయానికి తరలివచ్చారు.నగరంలో ఇంటింటికీ తిరుగుతూ నీరాజానాలం దుకుంటున్న గంగమ్మ పేరంటాల వేషధారణలో ఆలయానికి చేరుకున్న అమ్మవారికి హారతి ఇవ్వటంతో జాతర ముగిసింది.మమ్మేలు మాయమ్మ గంగమ్మ అందరినీ కరుణించు దయగల తల్లీ అంటూ భక్తులు మోకరిల్లారు. కల్పవల్లి, భక్తుల పాలిట కొంగుబంగారం, తిరుమల శ్రీవారి సోదరి, మహిమాన్విత శక్తి కలిగిన గ్రామదేవతగా పిలిస్తే పలికే దైవంగా కోరిన కోర్కెలు తీర్చే దేవతగా విరాజిల్లుతున్న తిరుపతి గంగ జాతర అంగరంగ వైభ వంగా జరిగింది. తాతయ్య గుంట గంగమ్మ జాతరలో ముఖ్య ఘట్టంగా భావించే సప్పరంలో భక్తులు భక్తిశ్రద్ధలతో అమ్మవారిని దర్శించి మొక్కులు తీర్చుకున్నారు. పెద్దఎత్తున పొంగళ్లు పెట్టారు.

చిత్తూరులో ఘనంగా గంగ జాతర

విశాలాంధ్ర - చిత్తూరు : జిల్లా కేంద్రమైన చిత్తూరు నగరంలో బుధవారం అమ్మవారి నిమజ్జనంతో గంగజాత వేడుకలు ముగిశాయి. మంగళవారం వేకువజామున నగరంలోని బజారు వీధి సంతపేట గిరింపేట కొండారెడ్డిపల్లి తదితర ప్రాంతాల్లో ఆలయ ధర్మకర్తల ఆధ్వర్యంలో అమ్మవారి విగ్రహాలు ను సాంప్రదాయబద్ధంగా ప్రతిష్టించారు. అనంతరం ప్రత్యేక పూజలు అభిషేకలు నిర్వహించారు. అనంతరం భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా పలువురు భక్తులు విచిత్ర వేషధారణతో పాటు పొంగళ్ళు అంబలి నైవేద్యంగా సమర్పించి తమ మొక్కులు తీర్చుకున్నారు. బుధవారం సాంప్రదాయబద్ధంగా నగరంలోని నడివీధి అమ్మవారికి ఆలయ ధర్మకర్త సి కె బాబు పొన్నెమ్మ గుడి నుంచి సారెను మేళ తాళాల మధ్య తీసుకెళ్లి అమ్మవారికి సమర్పించారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి ఓం శక్తి భక్తులు విన్యాసాల మధ్య అమ్మవారి నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నగరంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. నగరంలో ట్రాఫిక్ సమస్యను దృష్టిలో ఉంచుకొని వాహనాలను సైతం దారి మళ్లించారు. బుధవారం నగరమంతా గంగ జాతర సందడి నెలకొంది.

కఠిన చర్యలు

(మొదటి పేజీ తరువాయి) ఇదే క్రమంలో పోలీసులు బాధ్యతా రహితంగా వ్యవహరిస్తే వారి పైనా చర్యలు తప్పవని స్పష్టం చేశారు. తిరుపతి జిల్లాలో జరిగిన సార్వత్రిక ఎన్నికల సందర్భంగా ఇప్పటివరకు 22మందిపై రౌడీషీట్లు ఓపెన్ చేశామని... ఇంకా కొంతమందిపై కూడా రౌడీషీట్లో ఓపెన్ చేస్తామని వివరించారు. కౌంటింగ్ జరిగే శ్రీ పద్మావతి మహిళా యూనివర్సిటీ ప్రాంగణం చుట్టూ మూడంచెల భద్రత ఉంటుందన్నారు. ఎన్నికల సంఘం సిఫారసు చేసిన వ్యక్తులు తప్ప... ఇంకెవరు లోనికి వెళ్లే అవకాశం లేదని స్పష్టం చేశారు. కేంద్ర బలగాలతో పాటు స్థానిక పోలీసు సిబ్బంది కూడా కౌటింగ్ కేంద్రం చుట్టూ పహారా ఉంటుందని వెల్లడించారు. పోలింగ్, కౌంటింగ్, ఫలితాలు వెల్లడి సందర్భాల్లో కార్యకర్తల నడుమ భావోద్వేగాలు ఉండడం సహజమేనని... అవి హింసాత్మక ఘటనలకు ప్రేరేపించకుండా పోలీసులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కౌంటింగ్ నాడు శ్రీకాళహస్తి రెవెన్యూ డివిజన్ పరిధిలోని సమస్యాత్మక గ్రామాల్లో 144 సెక్షన్ అమల్లో ఉంటుందన్నారు. కౌంటింగ్ ముగిసిన మరో పది రోజులు కూడా పోలీసులు పహారా కాస్తారని తెలియజేశారు. ప్రతి పౌరుడు బాధ్యతాయుతంగా వ్యవహరించి శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా నడుచుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో శ్రీకాళహస్తి డీయస్పీ ఉమామహేశ్వరరావు, 1వ పట్టణ సీఐ నరసింహారావు, రెండవ పట్టణ సీఐ రారాజు, తొట్టంబేడు ఎస్ఐ రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

బాధ్యతగా పనిచేయాలి

(మొదటి పేజీ తరువాయి) సూపర్వైజర్లకు, సహాయకులకు, మైక్రో అబ్జర్వర్స్ లకు జూన్ 4వ తేదీన జరిగే కౌంటింగ్ విధానంపై ఒక రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...జూన్ 4 వ తేదీన జరిగే సార్వత్రిక ఎన్నికలు- 2024 ఓట్ల లెక్కింపు విధానంలో ఆయా నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు, కౌంటింగ్ సూపర్వైజర్లు, సహాయకులు, మైక్రో అబ్జర్వర్లు కీలక పాత్ర వహించి కౌంటింగ్ ప్రశాంతంగా జరిగేలా చూడాలని తెలిపారు. శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో ఒక పార్లమెంటు, అసెంబ్లీ కి సంబంధించిన ఏడు నియోజకవర్గాల వారీగా కౌంటింగ్ ప్రక్రియ జరుగుతుందని తెలిపారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు విధులు కేటాయించబడిన సంబంధిత అధికారులు అందరు ఈవీఎం, వీ వీ ప్యాట్ లు, ఓట్ల లెక్కింపుల గురించి హ్యాండ్ బుక్ ని క్షుణ్ణంగా చదివి అవగాహన చేసుకుని కౌంటింగ్ నిర్వహణలో ప్రముఖ పాత్ర వహిం చాలని తెలిపారు. కౌంటింగ్ విధులు కేటాయించబడిన సిబ్బంది ఉదయం 7.00 గంటలకు అందరూ కౌంటింగ్ కేంద్రానికి చేరుకోవాలని, ఎలాంటి అలసత్వం వహించరాదని అన్నారు. ఓటర్ల లెక్కింపు ఉదయం 8.00 గంటలకు ప్రారంభమవుతుందని ఆర్వోలు అందరూ కౌంటింగ్ ముందుగానే నియోజకవర్గాల వారిగా ఈవీఎంలను సరి చూసుకోవాలని తెలిపారు. అలాగే పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియపై కూడా సంబంధిత అధికారులు జాగ్రత్త వహించి కౌంటింగ్ నిర్వహించవలసి ఉంటుందని తెలిపారు. కౌంటింగ్ సమయంలో వీడియో కవరేజ్ చేపట్టడం, కౌంటింగ్ రోజు కేంద్ర ఎన్నికల సంఘం ప్రత్యేక పరిశీలన ఉంటుందన్నారు. కౌంటింగ్ లో పాల్గొనే ప్రతి ఒక్క సిబ్బంది, వివిధ రాజకీయ పార్టీల పార్టీ ఏజెంట్లు కూడా కచ్చితంగా గుర్తింపు కార్డులు ధరించాలని తెలిపారు. కౌంటింగ్ విధులు కేటాయించిన సిబ్బందికి త్రాగునీరు, భోజన సౌకర్యం కల్పించాలని తెలిపారు. కౌంటింగ్ అనంతరం ఈ వీ ఎం, వీ వీ ప్యాట్ లు, పటిష్టమైన బందోబస్తు ద్వారా స్ట్రాంగ్ రూమ్ లోకి చేర్చేలా ఆయా నియోజకవర్గాల ఆర్వోలు సిద్ధంగా ఉండాలన్నారు. కావున ప్రతి ఒక్కరు కౌంటింగ్ విధానం సజావుగా జరిగేలా తమ వంతు బాధ్యతగా పనిచేయాలన్నారు. ఈ శిక్షణ కార్యక్రమానికి సుమారు 950 మంది హాజరు కావడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ధ్యాన చంద్ర, తిరుపతి మునిసిపల్ కమిషనర్ అదితిసింగ్, తిరుపతి, శ్రీకాళహస్తి, సూళ్లూరుపేట, గూడూరు, రిటర్నింగ్ అధికారులు నిశాంత్ రెడ్డి రవిశంకర్ రెడ్డి, చంద్రముని, కిరణ్ కుమార్ రెడ్డి, నియోజకవర్గాల ఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

తరిగొండ వెంగమాంబ బృందావనంలో పుష్పాంజలి

విశాలాంధ్ర -తిరుపతి: 18వ శతాబ్దపు శ్రీ వేంకటేశ్వర స్వామివారి పరమ భక్తుల్లో ఒకరైన మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ 294వ జయంతిని తిరుమలలో అంగరంగ వైభవంగా నిర్వ హించారు. మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ 294వ జయంతిని పురస్కరించుకుని తిరుమల లోని వెంగమాంబ బృందావనంలో బుధవారం సాయంత్రం టీటీడీ వెంగమాంబ ప్రాజెక్టు సంచాలకులు శ్రీ భూమన్ సుబ్రమణ్యం రెడ్డి పుష్పాంజలి సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెంగమాంబ శ్రీ వేంకటేశ్వరుడు, తరిగొండ లక్ష్మీ నృసింహస్వామిపై గొప్ప రచనలు చేశారని అన్నారు. వెంగమాంబ ప్రాజెక్ట్ ద్వారా టీటీడీ ఆమె సాహిత్యాన్ని ప్రచారం చేస్తూ, ప్రతి సంవత్సరం తరిగొండ, తిరుపతి మరియు తిరుమలలో జయంతి ఉత్సవాలను నిర్వహిస్తోందని చెప్పారు. శ్రీవారికి ఏకాంతసేవ సమయంలో అన్నమయ్యలా వెంగమాంబ ముత్యాలహారతి నేటికీ కొనసాగుతున్నాయని వివరించారు. అంతకుముందు నాద నీరాజనం వేదికపై టీటీడీ ఆస్థాన విద్వాంసులు డా. బాలకృష్ణ ప్రసాద్‌తో పాటు ప్రముఖ అన్నమాచార్య ప్రాజెక్టు గాయని శ్రీమతి బుల్లెమ్మ వెంగమాంబ రచించిన కీర్తనలను అత్యద్భుతంగా ఆలపించారు. ఈ కార్యక్రమంలో క్యాటరింగ్ ప్రత్యేకాధికారి శ్రీ జిఎల్ఎన్ శాస్త్రి, వెంగమాంబ వంశీయులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఆలరించిన అర్జున తపస్సు

విశాలాంధ్ర - కార్వేటినగరం: మండల పరిధిలోని కత్తెరపల్లి గ్రామంలో వెలసి ఉన్న శ్రీద్రౌపదీ దేవీ సమేత ధర్మరాజుల వారి మహా భారత వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం నిర్వహించిన అర్జున తపస్సు భక్తులను ఎంతో ఆకట్టుకుంది. వేకువ జామున అర్చకులు స్వావారిని సుప్రభాత సేవతో మేల్కొలిపి అర్చనలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం ద్రౌపదీదేవీ ఉత్సవ మూర్తితో పాటు శ్రీకృష్ణ, భీమ, అర్జున, నకుల, సహదేవుల ఉత్సవ విగ్రహాలను గ్రామవీధులో ఊరేంగించారు. అనంతరం మధ్యాహ్నం ఆలయ ఆవరణంలో ఏర్పాటు చేసిన అర్జున తపస్సుమాను వద్దకు చేరుకున్న అర్జున వేషదారి అర్జున తపస్సు ఘట్టానికి సంబంధించిన పద్యాలను ఆలపిస్తూ తపస్సుమాను అదిరోహిస్తూ తన వెంట తీసుకెళ్ళిన వీబూతి, నిమ్మ పళ్లను భక్తులపై విసిరారు. దీంతో వీబూది, నిమ్మపళ్ల కోసం భక్తులు ఎగబడ్డారు. ఈ క్రమంలో భాగంగా సంతానం లేని మహిళలు సంతానం కోసం తడి బట్టలతో తపస్సు మాను చుట్టూ వరపడ్డారు. అర్జున తపస్సు సంబందించిన ఘటాన్ని భాగవతారిణి భక్తులకు కనులకు కట్టినట్లు వివరించారు.ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు ధనగిరిరెడ్డి. బాబురెడ్డి పలువురు భక్తులు పాల్గొన్నారు.

ప్రపంచ జీవవైవిధ్య దినోత్సవ పోటీల్లో విశ్వం విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర - తిరుపతి:
స్థానిక తిరుపతి లోని ఎస్వీ జూ పార్క్ నందు ప్రపంచ జీవవైవిధ్య దినోత్సవ సందర్భంగా నిర్వహించిన చిత్రలేఖనం మరియు వ్యాస రచన పోటీల్లో విశ్వం విద్యా సంస్థల విద్యార్థులు పాల్గొని ప్రతిభ కనబరిచి ప్రథమ,ద్వితీయ మరియు తృతీయా బహుమతులు సాదించారు,ప్రతిభ కనబరిచిన విద్యార్థులను జూపార్క్ క్యూరేటర్ ఐ.ఎఫ్.ఎస్. సి. సెల్వం,ఐ.ఎఫ్.ఎస్. యశోదా భాయ్, తిరుపతి డిఎఫ్ఓ సతీష్ రెడ్డి చేతుల మీదుగా అవార్డులను మరియు ప్రశంసా పత్రాలను ప్రదానం చేసి అభినందించారు. ఈ సంద్భంగా బహుమతులు సాధించిన విద్యార్థులను విశ్వం స్కూల్స్ అధినేత డాక్టర్ ఎన్.విశ్వనాథ్ రెడ్డి,అకడమిక్ డైరెక్టర్ ఎన్. విశ్వచందన్ రెడ్డి,విశ్వశ్రీ తదితరులు అభినందించారు.

1.6 రెట్ల ఇయర్ ఆన్ ఇయర్ వృద్ధిని నమోదు చేసిన ఫ్లిప్‌కార్ట్ గ్రోసరీ

విశాలాంధ్ర - తిరుపతి: భారతదేశంలోని స్వదేశీ ఇ-కామర్స్ మార్కెట్‌ప్లేస్ అయిన ఫ్లిప్‌కార్ట్ తమ కిరాణా వ్యాపారంలో ఇయర్ ఆన్ ఇయర్ 1.6 రెట్ల వృద్ధిని నమోదు చేసింది. ఈ ప్రతిష్టాత్మక మైలు రాయి భారతదేశ వ్యాప్తంగా వినియోగదారులకు రోజువారీ నిత్యావసరాల విస్తృత అవకాశాలతో గొప్ప ధరలు సౌలభ్యంతో అత్యుత్తమ ఆన్‌లైన్ షాపింగ్ అనుభవాన్ని అందించడంలో ఫ్లిప్‌కార్ట్ యొక్క నిబద్ధతకు నిదర్శనం అని ఫ్లిప్కార్ట్ గ్రోసరీ విభాగ ప్రతినిధి హరికుమార్ జి వెల్లడించారు. కస్టమర్-ఫస్ట్ సంస్థగా , ఫ్లిప్‌కార్ట్ గ్రోసరీ సరసమైన ధరలకు తాజా ఉత్పత్తులను అందించడాన్ని నిర్ధారిస్తుందన్నారు. తమ విస్తరణ ప్రయాణంలో భాగంగా, ఫ్లిప్‌కార్ట్ బెంగళూరు, చెన్నై, కోల్‌కతా, ముంబై న్యూఢిల్లీ వంటి మెట్రోలతో పాటు భారత్‌లోని టైర్ 2 ప్లస్ పట్టణాల్లో తన కార్యకలాపాలను మరింతగా పెంచుతోందన్నారు. ఈ నగరాలలో ఔరంగాబాద్, బంకురా, బొకారో , ఛతర్‌పూర్, గౌహతి, జంషెడ్‌పూర్, కృష్ణానగర్ విశాఖపట్నం వంటి నగరాల్లో వినియోగదారులు వృద్ధిని ముందుకు నడుపుతున్నారన్నారు. విభిన్న వర్గాల ప్రజలలో దాని ప్రజాదరణను ఇది ప్రతిబింబిస్తుందని, యాక్సెసిబిలిటీ శీఘ్ర సేవలలో అగ్రగామిగా , ఫ్లిప్‌కార్ట్ గ్రోసరీ ఇప్పుడు బెంగళూరు, చెన్నై, కోల్‌కతా, ముంబై, న్యూ ఢిల్లీ వంటి మెట్రోలతోపాటుగాఅనంతపురం, బెర్హాంపూర్, గోరఖ్‌పూర్, మొరాదాబాద్, నాగావ్, సహర్సా, షిమోగా, వెల్లూరు, అనేక ఇతరాలు వంటి టియర్ 2 ప్లస్ పట్టణాలతో సహా 200కి పైగా నగరాల్లో మరుసటి రోజు డెలివరీని అందించే ఏకైక ఇ-కామర్స్ కంపెనీ గా నిలిచిందన్నారు. విస్తృత శ్రేణి ఉత్పత్తులను ప్రారంభ ధర రూ. 5,పరిధిలో అందిస్తుందని, ఇ-కిరాణా దుకాణదారులకు విలువైన గమ్యస్థానంగా ఫ్లిప్‌కార్ట్ గ్రోసరీ స్థానాన్ని ఇది మరింత సుస్థిరం చేసిందన్నారు.అత్యధిక ఆదరణ గల విభాగాల పరంగా నూనె , నెయ్యి, ఆటా మరియు టీ, కాఫీ, వ్యక్తిగత సంరక్షణ , డిటర్జెంట్లు వంటి ఎఫ్ఎంసిజి ఫేవరెట్‌ల వంటి ముఖ్యమైన వస్తువులలో ఫ్లిప్‌కార్ట్ 1.6 రెట్లు వృద్ధిని సాధించిందని, ఫ్లిప్‌కార్ట్ నిత్యావసర ఇతర వస్తువులలో బలమైన వృద్ధిని నమోదు చేసిందన్నారు. , లిక్విడ్ డిటర్జెంట్లు పరంగా 1.8 రెట్లు , డ్రై ఫ్రూట్స్ 1.5రెట్లు ఎనర్జీ డ్రింక్స్ 1.5రెట్లు వంటి ప్రీమియం కేటగిరీలలో చెప్పుకోదగ్గ పెరుగుదలను నమోదు చేసిందని, పెరుగుతున్న డిమాండ్‌కు అనుగుణంగా మౌలిక సదుపాయాల విస్తరణ చేశామని చెప్పారు.

ముత్యాలమ్మకు ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి ఎన్డీయే కూటమి అభ్యర్థి బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి 45వ జన్మదినం పురస్కరించుకుని టీడీపీ నేతలు కాసరం రమేష్, వజ్రం కిషోర్ ఆధ్వర్యంలో బుధవారం ముత్యాలమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇందులో భాగంగా అమ్మవారికి 101 కొబ్బరి కాయలు కొట్టారు. బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి పేరున అర్చన, అభిషేకం చేయించారు. బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి ఇలాంటి జన్మదినాలు మరెన్నో జరుపుకోవాలని వారు అమ్మవారిని వేడుకున్నారు. వచ్చే నెల 4వ తేదీన వెలువడే ఎన్నికల ఫలితాల్లో బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి విజయఢంకా మోగించాలని వారు కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గుమ్మడిపూడి దశరథచారి, క్లస్టర్ ఇంచార్జి కంఠా రమేష్, వన్నెకుల క్షత్రియ సాధికార కమిటీ సభ్యులు మిన్నల్ రవి, వాకచర్ల గుర్రప్ప శెట్టి, బి.రేణుకాదేవి, పేట బాలాజీ, బీజే ప్రసాద్, లక్ష్మనేని మధుబాబు, లెనిన్ బాబు, మదన్, ఢిల్లీ బాబు, సుబ్బయ్య, పోలూరు శ్రీనివాసులురెడ్డి, యశ్వంత్, తుమ్మ భరత్, కటికం సుబ్రహ్మణ్యం, ఖాదర్ భాష, అస్మత్, కరీం, వివేక్, రాకేష్, పూల సిద్దులయ్య, పూల ఆనంద్, చింతపూడి లోకేష్, మధు, కృష్ణమనాయుడు, జయశ్రీ, ఈశ్వరి, పవన్, మందల యాదగిరి, దారపొండు, ధనంజయులు నాయుడు, ముజీబ్, మీర్జా, గంగలపూడి హరి, వెంకటముని, భరత్, కాసరం శీను, కిరణ్, రాజా తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి జన్మదిన వేడుకలు బుధవారం శ్రీకాళహస్తిలో బొజ్జల యువత ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా ఎన్టీఆర్ భవన్ లో భారీ కేక్ కట్ చేసి అభిమానులు, టీడీపీ శ్రేణులకు పంచి పెట్టారు. అదేవిధంగా శ్రీకాళహస్తీశ్వర ఆలయ సమీపంలో అన్నదానం చేశారు. బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి ఇలాంటి జన్మదినాలు మరెన్నో జరుపుకోవాలని వారు కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో బాలాజీ, ప్రవీణ్, హరి, ఖాదర్, జయప్రకాశ్, మీర్జా, మునికృష్ణ, సిద్దులయ్య, యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా లక్ష్మీనరసింహస్వామి జయంతి వేడుకలు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరస్వామి ఆలయానికి అనుబంధంగా భక్తకన్నప్ప కొండపై వెలసిన లక్ష్మీనరసింహస్వామి జయంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా ముక్కంటి ఆలయ ఆధ్వర్యంలో స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. ముందుగా కలశ స్థాపన చేసి ప్రత్యేక సుదర్శన హోమం నిర్వహించారు. అనంతరం లక్ష్మీనరసింహస్వామికి పాలు, పెరుగు, పంచామృతం, గంధం, పసుపు, కుంకుమ, సుగంధ ద్రవ్యాలతో ప్రత్యేక అభిషేకాన్ని నిర్వహించారు. ఈ పూజల్లో ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు, ఆలయ ప్రధాన అర్చకులు కరుణాకర్ గురుకుల్, ఉప ప్రధానార్చకులు దక్షిణామూర్తి, వేద పండితులు అర్ధగిరి, ఆలయ ఏఈ వేణుగోపాల్ రెడ్డి, వర్క్ ఇన్స్పెక్టర్ సూర్య ప్రతాప్, ఛైర్మన్ సీసీ సుదర్శన్ రెడ్డి, పరిచారకులు గోవింద్ శర్మ, చందు శర్మ, రాకేష్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

వాహనాలకు మాత్రమే పెట్రోల్ పట్టాలి: తహశీల్దార్

విశాలాంధ్ర – సోమల : చిత్తూరి జిల్లా పుంగనూరు నియోజకవర్గ పరిధిలోని సోమల మండలంలో గల పెట్రోల్ పంపుల ను స్థానిక అధికారులు సందర్శించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ నాగరాజ మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు అలాగే రాష్ట్రం లో ఇటీవల ఎన్నికల్లో జరిగిన పెట్రోల్ దాడులు , ఘర్షణలు దృష్టిలో ఉంచుకొని పెట్రోల్ బంకు లకు నియమాలను పాటించాలని ఉత్తర్వులు జారీచేశారు. ఈ క్రమంలో పెట్రోల్ కొరకు వినియోగదా రులు ఒక లీటర్ వాటర్ బాటిల్ లోని అలాగే పాలిథిన్ కవర్ల ల లోను తమ అవస రాలు కు బంకు ల నుండి తీసుకొనే వారు.ప్రస్తు తం ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జూన్ 10 వ తేదీ వరకు మండ లం లోని ఏ పెట్రోల్ బంక్ యజమానులు విడి విడి గా వినియోగ దారుల కు పట్టా రా దని అలా కాదని కవర్లు ,బాటిల్ లో నింపిన లైసెన్స్ లు రద్దు చేస్తామని తహశీల్దార్ నాగరాజు తెలిపారు.ఈ కార్య క్రమంలో మండల అభివృద్ధి అధికారులు, నారాయణ ,ఈ ఓ అర్ డి లక్ష్మీదేవి ,ఆర్.ఐ.శుభకృల్లా తదితరులు పాల్గొన్నారు.

మంత్రిని కలసిన మండల ప్రజా ప్రతినిధులు

విశాలాంధ్ర – సోమల : సోమల మండలం లోని ప్రజా ప్రతినిధులు బుధవారం ఉదయం తిరుపతి లో రాష్ట్ర మంత్రి డా.పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని మర్యాద పూర్వకంగా ప్రజా ప్రతినిధులు కలసారు.అనంతరం వారు మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తో పోలింగ్ సరళి గురించి చర్చించారు.మండలం లో చేసిన అభివృద్ధి కార్యక్రమాలే వైస్సార్ పార్టీ కి అధిక మెజార్టీ సాధిస్తుందని మంత్రికి తెలిపారు. అనంతరం జిల్లా వ్యవసాయ సహకార సంఘం సభ్యులు పెద్దిరెడ్డి సుధీర్ రెడ్డి కి జన్మ దిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈకార్యక్రమంలోస్థాని క ప్రజా ప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు..

గ్రామీణ బ్యాంకు మేనేజర్ గా బాధ్యతలు

విశాలాంధ్ర – బుచ్చినాయుడు కండ్రిగ :– సప్తగిరి గ్రామీణ బ్యాంకులో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది బదిలీల లో భాగంగా మండల కేంద్రంలోని సప్తగిరి గ్రామీణ బ్యాంకులో కొత్త మేనేజర్ గా బుధవారం ఆర్ వెంకటరమణ బాధితులు చేపట్టారు, ఈ బ్యాంకు నందు విధులు నిర్వహిస్తున్న బ్యాంక్ మేనేజర్ నాగార్జున ను చిత్తూరుకు బ్యాంకుకు బదిలీ చేశారు, పీలేరు ప్రాంతంలోని సప్తగిరి గ్రామీణ బ్యాంకులో పనిచేసిన ఆర్ వెంకటరమణ బదిలీపై బియన్ కండ్రిగ బ్యాంకు సేవలందించడానికి బాధ్యతలు చేపట్టారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, డ్వాక్రా, బంగారు, వ్యవసాయం రుణాలు సకాలంలో అందిస్తామన్నారు, ప్రజలు బ్యాంకు ద్వారా లబ్ది పొందినవారు నుండి చెల్లించే రుణాలును బ్యాంకుకు కచ్చితంగా చెల్లించాలన్నారు. పేదలకు ప్రభుత్వ అందించే రుణాలు బడుగు బలహీన వర్గాలకు చెందిన పేదవారికి ఉపయోగపడే విధంగా బ్యాంకు సేవలను అందిస్తామన్నారు,

ఏపీ సిఎస్ జవహర్ రెడ్డిని తక్షణమే బదిలీచేయాలి: జనసేన

విశాలాంధ్ర – తిరుపతి: వైసిపి కార్యకర్తగా దిగజారి పనిచేస్తున్న .. ఏపీ సిఎస్ జవహర్ రెడ్డి ని వెంటనే బదిలీ చేయాలని .... జనసేన పార్టీ తిరుపతి నేత కిరణ్ రాయల్ డిమాండ్ చేశారు. తిరుపతి ప్రెస్క్లబ్లో బుధవారం మీడియా ముందు జనసేన నాయకులు ఆకేపాటి సుభాషిని , సుమన్ బాబు లతో కలిసి కిరణ్ మాట్లాడుతూ .. ఉమ్మడి పార్టీల కూటమి అధికారంలోకి రావాలని , విదేశాల నుండి సైతం ఏపి కి వచ్చి ఆంధ్రులు ఓట్లు వేశారని ఓటర్లను కొనియా డారు. జవహర్ రెడ్డి ఉన్నాడన్న ధైర్యంతో వైకాపా రౌడీ మూకలు ఈవీఎంలను బద్దలు కొట్టడానికి ప్రయత్నించారని ఆరోపించారు. జోహార్ రెడ్డి వ్యవహారం పై ఢిల్లీలోని చీఫ్ ఎలక్షన్ కమిషన్ కు లెటర్ రాసామన్నారు. అలాగే పోస్ట్ ద్వారా ఢిల్లీలోని ఈసీ కి అందేలా పంపామన్నారు. 43 వేల కు పైగా పోలింగ్ బూతులు రాష్ట్రంలో ఉంటే అందులో 34 వేల పోలింగ్ బూత్లకు సీసీ కెమెరాలు పెట్టి పోలింగ్ నిర్వహించారని దీనిని బట్టి చూస్తే రాష్ట్రంలో దొంగ ఓట్ల వ్యవహార ప్లానింగ్ పరిస్థితి ఎలా ఉంటుందో ప్రజలు గ్రహించాల న్నారు. ఈవీఎంల తారుమారు లాంటివి జరిగితే.. నిజమైన ఓటర్లు వేసిన ఓట్లకు విలువుండదని ఆవేదన వ్యక్తం చేశారు.

మోడీ ప్రధాని కాలేడు

వైకాపాపై వ్యతిరేకత ఈ ఎన్నికల్లో స్పష్టంగా కనిపించింది

– తిరుపతి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చింతా మోహన్

విశాలాంధ్ర -తిరుపతి: రానున్నది ప్రాంతీయ పార్టీల పాలన అని దీంతో ఈసారి బిజెపి ప్రతిపక్ష స్థానంలో నిలుస్తుం దని... మోడీకి ఈసారి ప్రధాని అయ్యే అవకాశాలు లేవని.. మాజీ కాంగ్రెస్ మంత్రి , ప్రస్తుత తిరుపతి కాంగ్రెస్ అభ్యర్థి చింతా మోహన్ సంచలన వ్యాఖ్యలు చేశారు. తిరుపతి ప్రెస్క్లబ్లో బుధవారం మీడియా ముందు కాంగ్రెస్ నాయకులు యార్లపల్లి గోపి తదితరులతో కలిసి చింతామోహన్ మాట్లాడుతూ .. జరిగిన ఎన్నికల్లో వైకాపాపై వ్యతిరేకత స్పష్టంగా కనబడిందన్నారు. ఈసారి వందల కోట్లు , ఓట్ల కోసం ఓటర్లకు పంచారని ఆరోపించారు. పవిత్ర పుణ్యక్షేత్రంలో పబ్లిక్ గా పంచుతున్నా పోలీస్ వ్యవస్థ మౌనవయించిందన్నారు. దేశం మొత్తం మీద మిగతా ప్రధాన పార్టీలు పంచిన దాంతో పోలిస్తే తమ కాంగ్రెస్ పార్టీ ఐదు శాతం కూడా ఓట్ల కోసం డబ్బులు పంచలేదని తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీకి మంచి భవిష్యత్తు రానున్నదని ఆశాభావం చేశారు.

తుమ్మూరు నందు
వైభవంగా కరిమాణిక్యస్వామి వారి తిరుచ్చిఉత్సవం

విశాలాంధ్ర - నాయుడుపేట: నాయుడుపేట పట్టణపరిధిలో తుమ్మూరు గ్రామం నందు వెలసివున్న శ్రీ శ్రీదేవి,భూదేవి,సమేత శ్రీ కరిమాణిక్యస్వామి దేవస్థానం నందు తిరుపతి తిరుమల దేవస్థానం ఆధ్వర్యంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాలలో భాగంగా బుధవారం ఉదయం తిరుచ్చి ఉత్సవం కార్యక్రమం కన్నుల పండుగగా నిర్వహించారు. మేళ్ల తాళాలతో గుడి అంతర్భాగమునందు నాలుగువైపులా స్వామి వారిని ఊరేగించారు. వేద పండితులు మంత్రోచ్ఛారణ నడుమ నిర్వహించిన ఈకార్యక్రమం చూపురలను ఆకట్టుకుంది. ప్రముఖ న్యాయవాది పసల గంగాప్రసాద్,సువర్ణ దంపతులు ఉభయదాతలుగా ఈకార్యక్రమానికి వ్యవహరించారు.వేదపండితులు,అర్చకులు కె.శేషాద్రి,కిషన్ స్వామి,బాలాజీ స్వామివారి ఉత్సవ విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.భక్తులకు తిరుపతి తిరుమల దేవస్థానం ఆధ్వర్యం లో తీర్థప్రసాదాలు అందజేశారు. సాయంత్రం నిర్వహించిన ఉంజల్ సేవలో తుమ్మూరు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. రాత్రి హనుమంత వాహనంపై స్వామివారు కొలువై గ్రామం నలువైపులా గ్రామోత్సవం నిర్వహించారు.ఈకార్యక్రమంలో డిప్యూటీ ఈవో దేవేంద్రబాబు,ఏ.ఈ.ఓ. కె.సుబ్బరాజు, సూపరిడెంట్ శ్రీనివాసులు, టెంపుల్ ఇన్స్పెక్టర్ హరిరెడ్డి,నాయుడుపేట పట్టణ పరిసర ప్రాంతాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

వైభవంగా ముగిసిన గంగమ్మ జాతర

విశాలాంధ్ర - కార్వేటినగరం: మండల పరిధిలోని ఆళత్తూరు గ్రామంలో వెలసి ఉన్న నడివీధి గంగమ్మ జాతర బుధవారం ఘనంగా ముగిసింది. ఈ సందర్భంగా అమ్మవారిని మంగళవారం రాత్రి పట్టువస్త్ర, సుగంధ భరిత పుష్పమాలికలు, విశేష ఆభరణాలతో సుదంరంగా అలంకరించి ప్రత్యేక వాహనంపై ప్రతిష్టించారు. అనంతరం అమ్మవారిని మంగళవాయిద్యాలు, బాణసంచాలు పేల్చి అంగరంగ వైభవంగా గ్రామ వీధులో ఊరేగించారు. భక్తులు ఇంటింటా కర్పూరహారతులు పట్టి మొక్కులు తీర్చుకున్నారు. అలాగే మహిళలు అధిక సంఖ్యలో వెయ్యికళ్ల దుత్తలను మోసి అమ్మవారికి మొక్కులు సమర్పించారు. బుధవారం సాయంత్రం అమ్మవారిని డప్పు వాయిద్యాల నడుమ గ్రామంలో ఊరేగిస్తూ జలదికి తరలించారు.ఈ క్రమంలో భాగంగా అమ్మవారి ఆలయంతో పాటు, గ్రామ వీధులను విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు సులువురు పాల్గొన్నారు.

మహిళల ఖాతాల్లోకి ఆసరా, చేయూత నగదు

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ : మహిళలలో పట్టరాని ఆనందం వ్యవసాయ రైతుల మోములో సంతోషం రాష్ట్ర ప్రభుత్వం డ్వాక్రా మహిళలకు అందించే ఆసరా, చేయూత నగదను విడుదల చేసింది. దీంతో మండలంలోని బడుగు బలహీన వర్గాల చెందినవారు ఆనందానికి హద్దులు లేకుండా బ్యాంకు వద్దకు పరుగులు తీస్తున్నారు. మండల కేంద్రంలోని సప్తగిరి గ్రామీణ బ్యాంక్ నందు బుధవారం వారికి సంబంధించిన ఆర్థిక లావేదేవీలను పరిశీలించుకుని డ్రా చేసుకున్నారు.ఈ నెల 14 తేదిన ఆసరా పథకం నిధులు మహిళల అకౌంట్లలో డబ్బులు జమయ్యాయి.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మహిళలకు శుభవార్త చెప్పింది. మహిళలు, రైతులకు వరుసగా డబ్బులు విడు దల చేసింది .తాజాగా మహిళలకు సంబంధించి ఈబీసీ నేస్తం, చేయూత, ఆసరా కింద నిధుల్ని వారి, వారి అకౌంట్లకు విడుదల చేసింది. అలాగే రైతులకు సంబంధించి ఇన్పుట్ సబ్సిడీని కూడా రైతుల అకౌంట్లకు జమ చేశారు. ఏపీలో అగ్రవర్ణాలలోని పేద మహిళలకు వైఎస్సార్ ఈబీసీ నేస్తం కింద.. 45 నుంచి 60 ఏళ్లలోపు వారికి ఒక్కొక్కరికి రూ.15 వేలు రూ చొప్పున అందిస్తోంది.. మార్చి నెలలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ బటన్ నొక్కినా డబ్బులు విడుదల కాలేదు. అయితే పోలింగ్కు ముందు లబ్ధిదారుల అకౌంట్లలో జమ చేయాలని భావించినా ఈసీ అనుమతించలేదు. తాజాగా ఈబీసీ నేస్తం కింది అర్హులైన మహిళల అకౌంట్లలో రూ.15వేల చొప్పున జమ చేశారు. మరోవైపు వైఎస్సార్ చేయూత కింద బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలకు చెందిన 45 నుంచి 60 ఏళ్ల వరకు అర్హులైనవారికి ఏడాదికి రూ.18,750 అందిస్తోంది ప్రభుత్వం. మార్చి నెలలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ బటన్ నొక్కినా ఈ డబ్బులు జమ కాలేదు.. ఎన్నికల కోడ్తో నిలిచి పోయాయి ఈ పథకానికి సంబంధించి కూడా తాజాగా ఒక్కొక్కరి అకౌంట్లో రూ.18,750 జమ చేసింది ప్రభుత్వం. అలాగే వైఎస్సార్ ఆసరా కింద ప్రభుత్వం డ్వాక్రా మహిళలకురూ. మండలంలో 721 గ్రూపులో ఉన్నాయి. 92 గ్రూపులు కు నిధులు మంజూరు కాకపోవడంతో ఎన్నికల కోడ్ తో జమ కాలేదు, ఇటీవల విడుదల చేసిన ఆసరా, చేయూత నగదు వారి ఖాతాలలో జమ చేశారు. రైతులకు సైతం రూ.1236 కోట్లను ఇన్పుట్ సబ్సిడీ కింద విడుదల చేశారు. ఈ పథకాలకు సంబంధించిన అర్హుల జాబితాను ఇప్పటికే ఆయా గ్రామ, వార్డు సచివాలయాల్లో అందుబాటులో ఉంచారు. అర్హత ఉన్నలబ్ధిదారులకు ఈ డబ్బుల్ని జమ చేస్తున్నారు.. ఒకవేళ జమకాని పక్షంలో దగ్గరలోని గ్రామ, వార్డు సచివాలయాల సిబ్బందిని సంప్రదించాల్సి ఉంటుంది.ఈ వైఎస్సార్ ఆసరా పథకం ద్వారా డ్వాక్రా పొదుపు సంఘాల మహిళలు తీసుకున్నటువంటి రుణాలను రాష్ట్ర ప్రభుత్వం తిరిగి చెల్లిస్తుంది.రాష్ట్ర ప్రభుత్వం తిరిగి వారికి 4 దశల్లో చెల్లిస్తుంది. చివరి దశలో ఎన్నికల కోడ్ వలన కొంత ఆలస్యం అయింది. వైఎస్సార్ ఆసరా పథకం అర్హుల పేర్లను ఇప్పటికే గ్రామ, వార్డు సచివాలయాలలో ఉంచారు. ఏపీ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలకు సంబంధించి డబ్బుల విడుదలకు ప్రతి ఏటా క్యాలెండర్ను ముందుగానే విడుదల చేస్తోంది. 2024కు సంబంధించి కూడా షెడ్యూల్ విడుదల చేశారు.. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి అందుకు తగిన విధంగా బటన్ నొక్కారు. అయితే ఎన్నికల కోడ్ రావడంతో పథకాల డబ్బులు లబ్ధిదారుల అకౌంట్లలో జమకాలేదు. మే 13 పోలింగ్ సమయంలో ఈ డబ్బుల్ని అకౌంట్లలో జమ చేస్తామని ప్రభుత్వం ఎన్నికల సంఘాన్ని కోరింది. అనుమతి రాలేదు. దీంతో పలువురు లబ్ధిదారులు ఆంధ్రప్రదేశ్ హైకోర్టును ఆశ్రయించారు.. డబ్బులు జమ చేసేందుకు ఈసీ అనుమతి ఇచ్చేలా ఆదేశాలివ్వాలని పిటిషన్లు దాఖలు చేశారు. దీంతో డబ్బులను అకౌంట్లలో జమ చేయలేకపోయారు. పోలింగ్ ముగియడంతో డబ్బులు లబ్ధిదారుల అకౌంట్లలోకి జమ చేశారు. నాలుగు రోజుల్లోనే రూ.5,868 కోట్లు నిధులు విడుదల చేశారు. ఆ తర్వాత విడివిడిగా ఇప్పుడు లబ్ధిదారుల అకౌంట్లలోకి జమ చేస్తున్నారు. లబ్ధిదారులు హైకోర్టును ద్వారా విజయం పొంది వారి ఖాతాలకు చేయూత, ఆసరా నిధులను జమ చేసుకున్నారు. దీంతో వారి కుటుంబాలలో సంతోషం వెలు విరిసింది, పాఠశాల పునర్ ప్రారంభం కావడంతో విద్యార్థుల అవసరాలకు ఉపయోగపడే విధంగా ఈ నిధులు పేదవారికి ఉపయోగపడ్డాది.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర -బుచ్చినాయుడు కండ్రిగ : వేసవి ఉష్ణోగ్రత నుండి చల్లటి వాతావరణం ఏర్పడడంతో వచ్చే సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది సిహెచ్ఓ, డి ఎన్ వెంకటేశ్వర్లు ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారి దివాకర్ ఆదేశాల మేరకు, మండలంలోని నీర్పాకోట గ్రామంలో బుధవారం గ్రామస్తులను సమావేశపరిచి వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల తీసుకోవలసిన జాగ్రత్త పై అవగాహన కల్పించారు, గ్రామంలో విచ్చలవిడిగా వ్యర్థాలు ద్వారా కలిగే అనర్థాలు పై వివరించారు, పేడదెబ్బలు ఇంటి ముందర నిలువ చేయకూడదన్నారు, కొబ్బరి చిప్పల లో ప్లాస్టిక్, పనికిరాని టైర్లు,నీరు నిల్వ వుండకూడదన్నారు, వీటిలో దోమలు వృద్ధి చెంది, మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా మొదలగు వ్యాధులు దోమలు ద్వారా సంభవిస్తాయన్నారు, ప్రతి శుక్రవారం గ్రామాన్ని వీధులను శుభ్రపరుచుకోవాలి అన్నారు, దోమల తెరలు వాడుకోవాలన్నారు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వారు అందించి సూచనలు జాగ్రత్తలు పాటించడం ద్వారా ఆరోగ్యం గా ఉంటారని వివరించారు.

వేరుశనగ విత్తనాలు లేక విలవిలలాడుతున్న రైతన్నలు

విశాలాంధ్ర- పుంగనూరు: ఖరీఫ్ సీజన్లో సకాలంలో రైతులందరూ వేరుశనగ విత్తనాలు వేసుకునే విధంగా ప్రతి సంవత్సరం రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీపై విత్తనాలు ఇవ్వడం జరుగుతుంది పుంగనూరు మండలంలో ఉన్న అధికారులు విత్తనాలు కావలసిన రైతులు ఈనెల 21వ తేదీ నుండి 23 వరకు ఆర్బికే కేంద్రాల్లో రిజిస్ట్రేషన్లు చేసుకోవాలని సూచించడం జరిగింది భీమ్ గాని పల్లి పంచాయతీ పరిధిలో కొంతమంది రైతులు 21వ తేదీన విత్తనాల కొరకు రిజిస్ట్రేషన్లు చేసుకోవడం మిగిలిన కొంతమంది రైతులు 22వ తేదీన విత్తనాల కొరకు రిజిస్ట్రేషన్లు చేసుకోవడానికి ఆర్బికే కేంద్రాలకు వెళితే వ్యవసాయ శాఖ అధికారిని మీరు రిజిస్ట్రేషన్ చేసుకుంటే ఇక్కడ ఇవ్వడానికి వేరుశనగ విత్తన కాయలు లేవని రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి అవకాశం లేదని రైతన్నలను ఆర్బికె కేంద్రం నుండి తరమడం జరిగింది దీనితో చేసేది లేక రైతన్నలు ఏడీఏ వ్యవసాయ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించడం జరిగింది ప్రతి ఏటా రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీపై ఇచ్చే విత్తనాలు తీసుకుని వేరుశెనగ పంట పెట్టే వాళ్ళమని కానీ ఈసారి అధికారుల నిర్లక్ష్యం వలన వేరే శనగ కాయలు లేక పంట పెట్టలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేయడం జరిగింది. అంతేగాక మీరు అధికార పార్టీకి చెందిన వారు కాదని మీకు ఇచ్చేది లేదని దిక్కున వారికి చెప్పుకోండి అంటూ మాపై వ్యవసాయ అధికారిని దుర్భాసలాడడం జరిగింది ఇంత వివక్షతో అధికారులు అధికార పార్టీకి చెందిన నాయకులకు వత్తాసు పలుకుతూ విత్తనాలన్నిటిని స్థానిక వైసీపీ నాయకులకు ఇవ్వడం వలన మాకు విత్తనాల కొరత ఏర్పడడం జరిగిందన్నారు ఇలాంటి అధికారులపై ఉన్నత అధికారులు చర్యలు చేపట్టి సరైన సమయంలో సకాలంలో విత్తనాలు వేసుకునే విధంగా అందరి రైతులకు వివక్ష లేకుండా విత్తనాలు ఇవ్వాలని కోరుతున్నామన్నారు దీనిపై డివిజన్ ఏడిఏ శివకుమార్ ను వివరణ కోరగా మండలానికి వచ్చిన విత్తనాల మేరకే రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ఆదేశాలు ఇవ్వడం జరిగిందని విత్తనాలు కొరత ఉండడం వలన మండలంలో ఉన్న అందరి రైతులకు విత్తనాలు ఇవ్వలేకపోతున్నామని దీనిపై రైతులు ఆందోళన చేస్తే ఎలా అంటూ హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతులు రమణ లక్ష్మన్న గంగులప్ప తదితరులు పాల్గొన్నారు.

శాంతి భద్రతల పరిరక్షణకే ఫ్లాగ్ మార్చ్

– ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు



విశాలాంధ్ర – చంద్రగిరి: పోలింగ్ రోజు తర్వాత గొడవలు జరిగిన రామిరెడ్డి గారి పల్లి, కూచువారిపల్లి, ఏ.రంగంపేట గ్రామాలలో శాంతిభద్రతలు పరిరక్షణ చేయాలనే ముఖ్య ఉద్దేశంతో జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు చంద్రగిరి పోలీసులు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఎన్నికల కౌంటింగ్ సమీపిస్తున్న నేపథ్యంలో చంద్రగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎలాంటి శాంతి భద్రతల సమస్యలు ఉత్పన్నం కాకుండా నిలువరించాలనే ముఖ్య ఉద్దేశంతో జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు చంద్రగిరి సీఐ రామయ్య ఆధ్వర్యంలో రామిరెడ్డి గారి పల్లి, కూచువారిపల్లి, ఏ.రంగంపేట గ్రామాలలో పోలీసులు ఫ్లాగ్ మార్చ్ ను నిర్వహించారు. స్థానికులతో సమావేశమై చట్టాన్ని అతిక్రమిస్తే క్రిమినల్ కేసులు తప్పవని హెచ్చరించారు. ప్రజలందరూ సంయమనం పాటిస్తూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐఎస్ఎఫ్ సీఐ శంకర్ ప్రసాద్, చంద్రగిరి ఎస్పైలు అనిత, పోలీస్ సిబ్బంది, సిఐఎస్ఎఫ్ బలగాలు పాల్గొన్నారు.

సమాజ మార్పుకు అధ్యయనమే నాంది

– సిపిఎం రాష్ట్ర నేత మిరియం వెంకటేశ్వర్లు

తిరుపతి – చిత్తూరు: అన్నమయ్య జిల్లాల సిపిఎం నాయ కులకు, కార్యకర్తలకు ఎనిమిది రోజులు పాటు యశోద నగర్‌లోని ఎంబి భవన్‌లో నిర్వహిస్తున్న అధ్యయన క్యాంపుకు సిపిఎం జిల్లా నేత కేఎన్ఎం ప్రసాద్ రావు ప్రిన్సిపల్ గా వ్యవహరించారు. అధ్యయన క్యాంపును ఉద్దేశించి సిపిఎం రాష్ట్ర నేత మిరియం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ దేశంలో మతోన్మాద ప్రమాదాన్ని ఎదుర్కోవాలంటే పార్టీ శ్రేణుల కు అధ్యయనం అవసరమని, సమాజ మార్పుకు నిత్యం పోరాడుతున్న సిపిఎం శ్రేణులు అధ్యయనాన్ని నిరంతరం చేపట్టాలన్నారు. మారుతున్న పరిస్థితులకు కనుగుణంగా పనిలో మార్పు రావాలని, అందుకు సైద్ధాంతిక స్థాయిని పెంచుకోవాల న్నారు. కేంద్రంలో, రాష్ట్రంలో వస్తున్న ప్రభుత్వాలు కార్పొరేట్లకు ఊడిగం చేసేవి తప్ప, ప్రజలకు మేలు చేసేవి కావని పేర్కొన్నారు. ప్రభుత్వ విధానాలపై అధ్యయనం చేయాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగ రాజు, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కందారపు మురళి, చిత్తూరు జిల్లా కార్యదర్శి వాడగంగరాజు,అన్నమయ్యజిల్లా నాయకులు చంద్రశేఖర్, రామాంజనేయులు పాల్గొన్నారు.

వసంత మండపంలో
శాస్త్రోక్తంగా శ్రీ నృసింహ పూజ

విశాలాంధ్ర – తిరుమల కల్చరల్ : వైశాఖ మాస ఉత్సవాల్లో భాగంగా శ్రీ నృసింహ జయంతిని పురస్కరించుకుని తిరుమల వసంత మండపంలో బుధవారం శ్రీ నృసింహ పూజ శాస్త్రోక్తంగా జరిగింది.మధ్యాహ్నం 3 నుండి 4.30 గంటల వరకు జరిగిన ఈ కార్యక్రమాన్ని శ్రీ వేంకటేశ్వర భక్తి ఛానల్ ప్రత్యక్ష ప్రసారం చేసింది.ఇందుకోసం శ్రీవారిని నృసింహ స్వామి అలంకారంలో సింహ వాహనంపై కొలువుదీ ర్చారు. సుదర్శన చక్రం, నరసింహుని ప్రతిమను ఏర్పాటుచేశారు. అభిము ఖంగా శ్రీ నరసింహస్వామివారి ప్రతిమలను ఆశీనులను చేశారు.పూజలో భాగంగా శ్రీ నృసింహ మంత్రాన్ని 108 సార్లు, శ్రీ నృసింహ అష్టోత్తర శతనామావళి, శ్రీ సుదర్శన మంత్రాన్ని 24 సార్లు పారాయణం చేసినట్టు చెప్పారు.ఈ కార్యక్రమంలో శ్రీవారి ఆలయ అర్చకులు, ధర్మగిరి వేద విజ్ఞాన పీఠం పండితులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

రామాంజుల రెడ్డికి చెవిరెడ్డి నివాళులు

– సప్తగిరికాలనీ ఉప సర్పంచ్ అశోక్ రెడ్డికి పరామర్శ

విశాలాంధ్ర –తిరుపతి రూరల్ : తిరుపతి అర్బన్ మండలం సప్తగిరి కాలనీ ఉప సర్పంచ్ అశోక్ రెడ్డికి ఇటీవల పితృ వియోగం నెలకొంది. బుధవారం స్థానిక నివాసం వద్ద ఏర్పాటు చేసిన రామాంజుల రెడ్డి కర్మ క్రియలకు ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి హాజరయ్యారు. రామాంజుల రెడ్డి చిత్ర పటానికి పుష్పగుచ్ఛం సమర్పించి నివాళులు అర్పించారు. ఎంతో ఆరోగ్యంగా ఉంటూ ఎన్నికల ప్రచారంలో ఉత్సాహంగా పాల్గొన్న రామాంజుల రెడ్డి.. ఒక్క సారిగా మన మధ్య లేరని తలుచు కుంటేనే భాదగా ఉందని చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అశోక్ రెడ్డిని పరామర్శించారు. కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

గంగజాతర ప్రశాంతంగా ముగియడం పట్ల
ఆరణి శ్రీనివాసులు హర్షం

విశాలాంధ్ర –తిరుపతి: తిరుపతి ప్రజల ఇలవేల్పు తాతయ్యగుంట గంగమ్మ జాతర ప్రశాంతంగా ముగియడం పట్ల ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు హర్షంవ్యక్తం చేశారు. వేలాది మంది భక్తులు గంగమ్మకు ఇష్టమైన వేషాల్లో వారం రోజులపాటు కొలిచి మంగళవారం మొక్కులు చెల్లించుకోవడం సంతోషంగా ఉందని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం తెల్లవారుజామున చెంప నరకడంతో ముగిసిన జాతర వేడుకల్లో భక్తిశ్రద్ధలతో భక్తులు వేచి ఉండి దర్శనం చేసుకోవడం గంగమ్మపై భక్తులకు ఉన్న నమ్మకాన్ని తెలుపుతుందని ఆయన అన్నారు. తిరుపతి ప్రజలందరిపై గంగమ్మ ఆశీశ్శులు మెండుగా ఉండాలని మరొక్కసారి కోరుకున్నట్లు ఆయన తెలిపారు. జాతర ప్రశాంతంగా ముగియడంలో గంగమ్మ గుడి ఆలయ అధికారులు, సిబ్బందికి, పోలీసులు, మున్సిపల్ కార్పోరేషన్ సిబ్బందికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

27న సామూహిక ఉచిత ఖత్నా కార్యక్రమం కరపత్రాల ఆవిష్కరణ

విశాలాంధ్ర – గూడూరు : గూడూరు పట్టణంలోని షాదీ మంజిల్ ఆవరణంలో బుధవారం సామూహిక ఉచిత ఖత్నా కార్యక్రమం కరపత్రాలను ఇన్సాఫ్ సమితి, పట్టణ మైనారిటీ నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఇన్సాఫ్ సమితి సలహాదారులు, డివిజన్ సభ్యులు ఎండీ. అన్వర్ బాష, షేక్ యస్థాని మాట్లాడుతూ ఇన్సాఫ్ సమితి ఆధ్వర్యంలో గూడూరు పట్టణంలోని షాదీమంజిల్ లో ముస్లిం సోదరుల పిల్లలకు ఈ నెల 27వ తేదీన సామూహిక ఉచిత వడుగులు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దీనికి సంబంధించిన కరపత్రాలు ఆవిష్కరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని పట్టణ, పరిసర గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇన్సాఫ్ సమితి రాష్ట్ర ఉప కార్యదర్శి షేక్ జమాలుల్లా మాట్లాడుతూ 27వ తెదీన ఉదయం ఖత్నా కార్యక్రమంలో భాగంగా మత గురువులు షఫీ మౌలానా ఉపన్యాసం ఉంటుందన్నారు. ఒడుగులు ఎందుకు చేయాలి, ఇస్లాం ధర్మంలో ఒడుగులు చేయించాల్సిన ఆవశ్యకతలను, మహమ్మద్ ప్రవక్త సందేశాన్ని వివరిస్తారన్నారు. 27వ తేదీన సామూహిక ఉచిత ఖత్నా కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఇన్సాఫ్ సమితి సభ్యులు షంషుద్దీన్ భాయ్, జమాలుల్లా, సయ్యద్ నయీమ్, అన్వర్ బాష, యస్థాని భాయ్, ఇబ్రహీం, షఫీ మౌలానా, హాషిం, అల్తాఫ్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీ స్వరూపానందేంద్ర స్వామిని కలిసిన టిటిడి చైర్మన్

విశాలాంధ్ర – తిరుమల : విశాఖ శారదా పీఠాధిపతి శ్రీ స్వరూపానందేంద్ర సరస్వతి మహాస్వామిని టీటీడీ చైర్మన్, తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర రెడ్డి మర్యాదపూర్వకంగా కలుసుకొని వారి ఆశీస్సులు పొందారు. బుధవారం సాయంత్రం తిరుమలలోని శారదా పీఠం కుటీరం వద్దకు ఆయన చేరుకుని కాసేపు ముచ్చటించారు. అనంతరం స్వరూపానందేంద్ర స్వామివారి ఆశీస్సులు అందుకున్నారు.

అమ్మవారి సేవలో స్వరూపానందేంద్ర స్వామిజీ

విశాలాంధ్ర –తిరుపతి రూరల్ : తిరుచానూరు శ్రీపద్మావతి అమ్మవారిని విశాఖ శారదా పీఠం పీఠాధిపతి స్వరూపానందేంద్ర స్వామిజీ, ఉత్తరాధికారి స్వాత్మానందేంద్ర సరస్వతి స్వామిజీ బుధవారం దర్శించుకున్నారు. వారికి ఆలయం వద్ద అధికారులు, అర్చకులు బాబుస్వామి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అమ్మవారి కుంకుమార్చన సేవలో పాల్గొన్న స్వామిజీలకు అమ్మవారి కుంకుమ, వస్త్రం, తీర్థ ప్రసాదాలు అందజేశారు.

పులివర్తి నానిని పరామర్శించిన
తిరువూరు టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కొలికపూడి శ్రీనివాసరావు

విశాలాంధ్ర –తిరుపతి రూరల్ : తిరుపతి మహిళా యూనివర్సిటీలోని స్ట్రాంగ్ రూమ్ పరిశీలించడానికి మే14వ తేదీ వెళ్లిన చంద్రగిరి తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని పై వైసీపీ మూకలు హత్యయత్నానికి ప్రయత్నించిన విషయం తెలిసిందే.. ఈ ఘటనలో గాయపడిన పులివర్తి నానిని పరామర్శించేందుకు బుధవారం తిరువూరు టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కొలికపూడి శ్రీనివాసరావు ఆయన స్వగృహంలో కలసి ఆయన యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఓటమి భయంతోనే వైసీపీ దాడులకు తెగబడుతుందని వారు ఆరోపించారు. చంద్రగిరిలో పులివర్తి నాని భారీ మెజార్టీతో గెలుస్తున్నారు అని తెలిపిన తిరువూరు టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కొలికపూడి శ్రీనివాసరావు.

అదృశ్యమైన మహిళ ఆచూకి లభ్యం..

విశాలాంధ్ర - సోమల: సోమల మండలం లో రెండు రోజుల క్రితం బాలప్ప గారి పల్లి కి చెందిన వెంకట రమణ తన కుమార్తె గౌరీ (22) మహిళ అదృశ్యం కేసును సోమల పోలీస్ స్టేషన్లో ఎస్.ఐ. నరసింహులు నమోదు చేశారు. పోలీసు కథనం మేరకు గౌరికి , ఆనంద్ కు ఒక సంవత్సరం క్రితం వివాహమైంది. కొద్దీ రోజుల పాటు సవ్యంగా జరిగిన కాపురం కొద్ది రోజుల గా భర్త ఆనంద్ వేధింపులు మొదలయ్యాయి ని గౌరీ తెలిపారు. ఆ వేధింపులు తట్టుకోలేక నే ఇంటి నుండి పారిపోయా అని తెలిపారు. అనంతరం ఆమె ఆచూకి కోసం వివిధ ప్రాంతాల్లో వేది కి చూసారు. చివరకు ఆ యువతి చిత్తూరు లో బంధువుల ఇంట ఉన్నట్లు సమాచారం అందుకున్న పోలీసులు అక్కడకు చేరుకుని ఆమె ను సోమల కు తీసుకొని మండల తహశీల్దార్ నాగరాజ సమక్షంలో వారి తల్లిదండ్రులకు అప్పజెప్పారని ఎస్.ఐ నరసింహులుతెలిపారు.

వేరుశెనగ విత్తనాలు అందరూ విత్తండి

విశాలాంధ్ర- గంగవరం: రైతులు అందరూ వేరుశెనగ విత్తనాలు విట్టుకోవాలని ఏ డీ ఏ శివకుమార్ అన్నారు. బుధవారం మండల ంలోని వేరుశెనగ విత్తనాల కేంద్రాలు పరిశీలించారు. అనంతరం అయన మాట్లాడు తూ తొలకరి వర్షాలు కురుస్తున్నాయని దుక్కులు చేసుకొని విత్తనాలకు అనుకూల సమయ్యాన్ని ఎంచుకోవాల్లన్నారు. ఆయనతో పాటు వ్యవసాయ అదిరిని హేమలత పాల్గొన్నారు.

ముక్కంటి హుండీ ఆదాయం రూ.1.42కోట్లు

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వర ఆలయ హుండీ ఆదాయం రూ. 1,42,89,890లు వచ్చింది. ఆలయ కార్య నిర్వహణాధికారి ఎస్వీ నాగేశ్వరరావు పర్యవేక్షణలో బుధవారం హుండీ ఆదా యం లెక్కించారు. ప్రధాన హుండీలతో పాటు పరివార దేవతల వద్ద ఉన్న హుండీల ద్వారా పై ఆదాయంతో పాటు 72గ్రాముల బంగారం, 487.8కిలోల వెండి, 124 నోట్ల విదేశీ కరెన్సీ వచ్చింది. గత నెల 24వ తేదీ నుంచి 28 రోజుల వ్యవధిలో ఈ ఆదాయం వచ్చినట్లు ఆలయ అధికారులు తెలిపారు.

బొజ్జల వెంకటసుధీర్ రెడ్డిని కలసిన శోభన్ నాయుడు

విశాలాంధ్ర -తొట్టంబేడు: టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి జన్మదినం పురస్కరించుకుని తొట్టంబేడు మండల టీడీపీ నేత శోభన్ నాయుడు బుధవారం హైదరాబాదులోని ఆయన స్వగృహంలో కలసి పుష్పగుచ్ఛం అందచేసి శుభాకాంక్షలు తెలిపారు. బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి ఇలాంటి జన్మదినాలు మరెన్నో జరుపుకోవాలని ఆయన కోరుకు న్నారు. ఈకార్యక్రమంలో నవీన్నాయుడు, బాలాజీ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

వరి పొలాలపై ఏనుగుల దాడులు

- చేతికొచ్చిన పంట నాశనం కావడంతో రైతుల ఆవేదన
- తరచూ ఏనుగులు దాడి చేస్తున్న పట్టించుకోని అటవీశాఖ అధికారులు

విశాలాంధ్ర - పాకాల : పాకాల మండలంలోని ఈ పాలగుట్టపల్లి గ్రామపంచాయతీ పరిధి లోని గ్రామాల రైతులు సాగు చేస్తున్న వరి పొలాలపై మంగళవారం రాత్రి ఏనుగుల గుంపు దాడి చేసి పంటను ధ్వంసం చేశాయి నోటికి వచ్చిన పంట నాశనం కావడంతో రైతులు తీవ్రంగా ఆవేదన చెందుతున్నారు. గత మూడు నెలలుగా తరచూ ఏనుగుల గుంపు తమ పంట పొలాలపై దాడి చేస్తున్న అటవీశాఖ అధికారులు పట్టించుకోవడంలేదని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మంగళవారం రాత్రి ఇ.పాలగుట్టపల్లి పంచాయతీ పరిధిలోని దేవినేని ఇండ్లు, వెంకట్రామాపురం ,వరదప్ప నాయుడు పేట, ఈ పాలగుట్టపల్లి గ్రామాల రైతులు సాగుచేసిన వరి పొలాలపై ఏనుగుల గుంపు దాడి చేసి వరి పైరు ను కాళ్లతోతొక్కి వడ్లు నేలపాలు చేశాయి. ఎంతో వ్యయ ప్రయాసలకు ఓర్చి సాగుచేసిన పంట చేతికి వచ్చే సమయంలో ఏనుగులు పొట్టన పెట్టుకోవడంతో రైతులు కన్నీరు మున్నీరవుతున్నారు. గత మూడు నెలలుగా ఏనుగులు సంచరిస్తున్నా వాటిని అరికట్టడంలో అటవీశాఖ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నా రని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కల్లూరు అటవీ ప్రాంతంలో నీటి గుంటలు లేకపోవడంతో నీటి కోసం రాత్రి వేళలో అక్కడ నుంచి ఏనుగుల గుంపు తరచూ తమ గ్రామాల వైపు వస్తున్నాయన్నారు. మూడు నెలల క్రితం తమ గ్రామానికి చెందిన రైతుల పంట పొలాలపై ఏనుగులు దాడి చేసిన సందర్భంలో ఏనుగులు రాకుండా ఉండేందుకు అడవి చుట్టూ కందకాలు తవ్వుతామని తెలిపిన అటవీ శాఖ అధికారులు ఇంతవ రకు ఆ పని చేయలేదన్నారు. అలా చేసి ఉంటే ఏనుగులు వచ్చి ఉండేవి కావని, రైతులు అలాగే గతంలో పంట నష్టపోయిన రైతుల కు ఇంతవరకు పరిహారం అందలేదని రైతులు ఆవేదన వ్యక్తంచే శారు. ఇకనైనా అటవీశాఖ ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి ఏనుగుల బెడద నుండి తమను కాపాడాలని కోరుతున్నారు.

విద్యుత్ చౌర్యం పై కేసు నమోదు

-ట్రాన్స్ఫార్మర్ పునరుద్ధరణ

విశాలాంధ్ర-వెదురుకుప్పం: ఓ వ్యక్తి అనధికారికంగా విద్యుత్ కనెక్షన్ ఇచ్చుకుని విద్యుత్ చౌర్యానికి పాల్పడి ట్రాన్స్ఫార్మర్ కాలిపోవడానికి కారకులైన అతనిపై కేసునమోదు చేసినట్లు మండల విద్యుత్ శాఖ అధికారి రామాంజనేయులు చెప్పారు.వివరాలలోకి వెళితే...మండలం లోని నల్లవెంగణపల్లి పంచాయితీ మిట్టూరు కు చెందిన వై.రామయ్య బుధవారం ఉదయం లైన్ కు తగిలించిన విద్యుత్ వైర్లుకు ఉన్న కొక్కీలు తీసే క్రమంలో రెండు వైర్లు టచ్ అవ్వడం తో అతని ఇంట్లో ఫ్యాన్ కాలిపోయిందని చెప్పారు..ఈ షార్ట్ సర్క్యూట్ తో ఆ గ్రామంలోని ట్రాన్స్ఫార్మర్స్ కూడా కాలిపోయిందని తెలిసింది.దీంతో ఊరంతా అక్కడక్కడ కరెంట్ పాస్ అవుతుందని సమాచారం అందుకున్న విద్యుత్ శాఖ అధికారులు గ్రామానికి చేరుకుని విద్యుత్ ట్రాన్స్ఫార్మర్స్ మరమ్మతులు చేసి సమస్య పరిష్కరించమన్నారు. ఈ నేపథ్యంలో అనధికారికంగా విద్యుత్ కనెక్షన్ తీసుకున్న వ్యక్తి పై విద్యుత్ చౌర్యం కేసును నమోదు చేసినట్లు విద్యుత్ శాఖ అధికారులు చెప్పారు.అనుమతులు లేకుండా అక్రమ విద్యుత్ వాడితే చర్యలు తప్పవని ఆశాఖ అధికారులు తెలిపారు.గ్రామాల్లో ప్రజానీకం విద్యుత్ శాఖ అధికారులకు సహకరించాలని అన్నారు.

బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి జన్మదిన సందర్భంగా

పేదలకు అన్నదానం

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : శ్రీకాళహస్తి నియోజకవర్గం టిడిపి జనసేన బిజెపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి జన్మదిన సందర్భంగా బీపీ అగ్రహారం టర్నింగ్ కూడలి వద్ద పోలూరు శ్రీనివాసులు రెడ్డి ఆధ్వర్యంలో పేదలకి అన్నదానం చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ శ్రీకాళహస్తి నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే అది బొజ్జల కుటుంబానికి సాధ్యమని, మాజీ మంత్రివర్యులు బొజ్జల గోపాల కృష్ణారెడ్డి అనేక పరిశ్రమలు తెచ్చి యువతకి ఉపాధి కల్పించిన ఘనత బొజ్జల గోపాలకృష్ణారెడ్డి దేనిని చెప్పారు. వారికి ధీటుగా వారి తనయుడు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి తండ్రిని మించిన తనయుడుగా శ్రీకాళహస్తి నియోజకవర్గం అభివృద్ధి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి చేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.అమీర్ మేస్త్రి, పి.మధు రెడ్డి, బి.రూకేష్, షేక్ షఫీ, మునిరాజు యాదవ్, రామయ్య, గోపాల్, యశ్వంత్, సోహెల్, మహబూబ్ ఖాన్, రేవంత్, బాలయ్య, రాష్ట్ర కార్యదర్శి దశరథ ఆచారి, కంటా రమేష్, టిడిపి రాష్ట్ర మైనార్టీ నేత షాకీరాలి, బిజె ప్రసాద్, రాజేందర్, సుబ్బు యాదవ్, శివ, ఖాదర్ బాషా, మధుసూదన్, ఖలీల్, కరీం భాయ్, ఎస్.కె.షఫీ, అస్మత్ రవి, మునియ్య, అస్సలాం, టిడిపి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఘనంగా బొజ్జల సుధీర్‌రెడ్డి 45వ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : శ్రీకాళహస్తి నియోజకవర్గం ఉమ్మడి అభ్యర్థి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి 45వ జన్మదిన వేడుకలను ఆయన అభిమానులు బుధవారం ఘనంగా జరుపుకున్నారు. బొజ్జల సుధీర్‌రెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని కొత్తపేట కార్గిల్ సెంటర్ దగ్గర మైనార్టీ నాయకుడు జావిద్ ఆధ్వర్యంలో కేక్ కటింగ్ చేసి, అనంతరం పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ మంత్రివర్యులు శ్రీకాళహస్తి నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత బొజ్జల గోపాలకృష్ణారెడ్డి తనయుడు బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి ఇలాంటి జన్మదిన వేడుకలను మరెన్నో జరుపుకోవాలని కోరుకున్నారు. జూన్ 4న వెలువనున్న ఎన్నికల ఫలితాల్లో శ్రీకాళహస్తి ఎమ్మెల్యేగా భారీ మెజారిటీతో విజయం సాధిస్తారని శ్రీకాళహస్తి నియోజక వర్గని అభివృద్ధి బాటలో పయని స్తారని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనారిటీ కార్యనిర్వాహక కార్యదర్శి షాకీర్ అలీ, రాష్ట్ర కార్యదర్శి దశరధాచారి, పాల సొసైటీ మాజీ చైర్మన్ ముని రాజా నాయుడు, మాజీ ఏఎంసీ చైర్మన్. జయచంద్ర నాయుడు, మైనార్టీ అధ్యక్షుడు షఫీ, ఖలీల్ భాషా, ఖాదర్ బాషా, గిరి, చాంద్ బాషా, సాజిత్, మధుసూదన్ రావు, ముని రాజా యాదవ్, చింతపూడి ధనంజయులు, సుబ్రహ్మణ్యం, మస్తాన్ రెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.

ప్రైవేటు విద్యా సంస్థలపై చర్యలు తీసుకోండి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: నిబంధనలు పాటించని ప్రైవేటు విద్యా సంస్థలపై ప్రైవేటు విద్యా సంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ శ్రీకాళహస్తి నియోజకవర్గం అధ్యక్షులు కోగిలి మునిచందు డిమాండు చేశారు. ఈ మేరకు ఆయన బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. శ్రీకాళహస్తిలో కొన్ని ప్రైవేటు విద్యాసంస్థలు వేసవి సెలవుల్లో సైతం తరగతులు నిర్వహిస్తున్నా యన్నారు. అదేవిధంగా ముందుగానే అడ్మిషన్ల ప్రక్రియ చేపట్టారన్నారు. ఈ విషయం విద్యాశాఖ అధికారులకు తెలిసినా పట్టించుకోక పోవడం బాధాకరమన్నారు. మే నెలలో చేరితే ఒక ఫీజు జూన్ మాసంలో చేరితే మరొక ఫీజు అని తల్లిదండ్రులకు మాయమాటలు చెప్పి కార్పొరేట్ విద్యా సంస్థలు అడ్మిషన్లు చేస్తున్నారన్నారు ఇప్పటికే కొన్ని విద్యాసంస్థల్లో అడ్మిషన్లు పూర్తి అయినాయని బోర్డులు వేశారన్నారు. ఇలాంటి వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని కోగిల మునిచందు డిమాండు చేశారు. లేదంటే ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని ఆయన హెచ్చరించారు.

పులివర్తి నానిని పరామర్శించిన గాలి భాను ప్రకాష్

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : తిరుపతి మహిళా యూనివర్సిటీలోని మే14వ తేదిన చంద్రగిరి తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని పై వైసీపీ మూకలు హత్యాయత్నానికి పాల్పడిన విషయం తెలిసిందే.. అయితే ఆయన తృటిలో ప్రాణాపాయం నుంచి తప్పించుకున్నారు. ఈ క్రమంలో గాయపడిన పులివర్తి నాని చికిత్స అనంతరం స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటున్నారు. బుధవారం నగరి నియోజకవర్గం టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గాలి భాను ప్రకాష్ రఘునాథ్ రిసార్ట్ లోని పులివర్తి నానిని కలిసి పరామర్శించారు. ఆయన యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఓటమి భయంతోనే పులివర్తి నానిపై దాడికి పాల్పడినట్లు గాలి భాను ఆరోపించారు. 30 ఏళ్ల చంద్రగిరి చరిత్ర ను పులివర్తి నాని తిరగరాయబోతున్నారని స్పష్టం చేశారు.

స్ట్రాంగ్ రూములను పరిశీలించిన చిత్తూరు టిడిపి ఎంపీ అభ్యర్థి

విశాలాంధ్ర -చిత్తూరు : ఎన్డీఏ కూటమి చిత్తూరు పార్లమెంటు అభ్యర్థి దగ్గుమళ్ళ ప్రసాదరావు బుధవారం చిత్తూరు సమీపంలోని ఎస్వీ సెట్ లో ని స్ట్రాంగ్ రూమ్ పరిశీలించారు . ఈవీఎంల భద్రతకు సంబంధించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. అలాగే స్ట్రాంగ్ రూముల వద్ద మూడంచెల భద్రత, పోలీసుల విధి నిర్వహణకు సంబంధించిన అంశాలపై ఆరాదీసారు.అంతేకాక స్ట్రాంగ్ రూముల వద్ద ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ రూమ్ నుంచి, భద్రపరిచిన ఈవీఎంల దృశ్యాలను సిసి పుటేజ్ ల ద్వారా క్షుణ్ణంగా పరిశీలించారు. పోలీస్ అధికారులు తమ కర్తవ్యాన్ని చిత్తశుద్ధితో నిర్వర్తించి, ఈవీఎంలకు ప్రత్యేకమైన భద్రత కల్పించాలని దగ్గుమళ్ళ ప్రసాదరావు పోలీస్ అధికారులకు సూచించారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

విశాలాంధ్ర-గుడిపాల : గుడిపాల మండలంలోని అరుల్ పురం చీలాపల్లి క్రాస్ వద్ద ఓ వ్యక్తి రోడ్డు దాటుతున్న సమయంలో అతివేగంగా వస్తున్న గుర్తు తెలియని కారం డి కొనడంతో వ్యక్తికి తీవ్ర గాయాలవడంతో సమీపంలోని సిఎంసి చిత్తూర్ క్యాంపస్ నకు తరలించారు, ఆ వ్యక్తికి కాలు ఫ్రాక్చర్ మరియు చెవిలోంచి రక్తస్రావడం కావడంతో అక్కడి ఎమర్జెన్సీ సిబ్బంది ఫస్ట్ ఎయిడ్ చేసి తగిన సదుపాయాలు లేకపోవడంతో వేలూరు సీఎం సి క్యాంపస్ కు తరలించడం జరిగింది. వివరాల్లోకి వెళితే గాయపడిన వ్యక్తి గుడిపాల మండలం కు చెందిన చెరుకూరు ఖండిగ గ్రామ వాసి నవీన్ వయసు 45 సంవత్సరాలు గా గుర్తించారు.

సమస్యాత్మక గ్రామాల్లో డిఎస్పీ పర్యటన

విశాలాంధ్ర – సోమల : సోమల మండలం లో పలమనేరు ఎస్.సి.ఎస్.టీ ,సెల్ డి.ఎస్.పి.రఘువీర్ బుధవారం మండలం లో సమస్యాత్మక ప్రాంతాల్లోఎన్నికల సంఘం ఆదేశాల మేరకు పర్యటించారు. ఈ సందర్భంగా నంజంపేట ,కమ్మ పల్లి మరియు సోమల గ్రామాల్లో పర్యటించి గ్రామస్తులు తో శాంతి భద్రతల పై సమావేశం ఏర్పాటు చేశారు.ఈ క్రమంలో ఆయన మాట్లాడుతూ మే 4 వతేదీ సార్వత్రిక ఎన్నికల లో బాగంగా ఓట్ల లెక్కింపు జరుగుతుందని అన్నారు.ఈ లోపు కానీ తర్వాత కానీ ప్రజలు ,రాజకీయ నాయకులు ఎలాంటి కవ్వింపు చర్యలు చేయరాదని తెలిపారు. గ్రామాల్లో యువత బెట్టింగ్ లు ,ఘర్షణలు వంటి వాటికి దూరంగా ఉండాలని సూచించారు. అలా ఎవరైనా చట్టవ్యతిరేకమైన కార్యక్రమాలు నిర్వహిస్తే చట్ట ప్రకారం కేసులు నమోదు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు సోమల ఎస్.ఐ.వి.నరసింహులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

సప్లిమెంటరీ పరీక్షలను సమర్థవంతంగా నిర్వహించాలి:డిఆర్వో

విశాలాంధ్ర –చిత్తూరు: జిల్లా వ్యాప్తంగా ఈనెల 24వ తేదీ నుంచి ప్రారంభం కానున్న ఇంటర్మీడియట్, పదవ తరగతి సప్లి మెంటరీ పరీక్షలకు సంబంధించి సంబంధిత అధికారులందరూ సమన్వయంతో కలిసి ఎటువంటి ఇబ్బందులు లేకుండా సజావుగా నిర్వహించాలని జిల్లా రెవిన్యూ అధికారి బి. పుల్లయ్య ఆదేశించారు. బుధవారం ఉదయం పరీక్షల నిర్వహణకు సంబంధించి వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశం డిఆర్ఓ ఛాంబర్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా డి ఆర్ ఓ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సమావేశం నిర్వహించడం జరుగుతోందని అన్నారు. ఇంటర్మీడియట్ కు సంబంధించి ఉదయం 9 నుంచి 12 వరకు, తిరిగి మధ్యాహ్నం 2:30 నుంచి 5:30 వరకు పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని అదేవిధంగా పదవ తరగతి సప్లమెంటరీ ఉదయం 9:30 నుంచి 12:30 వరకు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఇంటర్మీడియట్ కు సంబంధించి 31 కేంద్రాల్లో పరీక్షలు నిర్వహించ బడతాయని మొదటి సంవత్సరానికి సంబంధించి 7,442 మంది రెండవ సంవత్సరానికి సంబంధించి 2577 మంది మొత్తం 10,019 మంది పరీక్ష రాయనున్నారని తెలిపారు. జూన్ 1వ తేదీ వరకు పరీక్షలు నిర్వహించ బడతాయని అన్నారు. అదేవిధంగా పదవ తరగతికి సంబంధించి 15 కేంద్రాలలో మొత్తం 2059 మంది విద్యార్థులు పరీక్ష రాయనున్నారని ఇందులో బాలురు 1302, బాలికలు 757 మంది పరీక్ష వ్రాస్తారని తెలిపారు. పరీక్షల నిర్వహణకు రెవిన్యూ యంత్రాంగం 144వ సెక్షన్ పరీక్షా కేంద్రాల వద్ద విధించడంతోపాటు ఆ ప్రాంతాలలో జిరాక్స్ కేంద్రాలు మూత వేయించేలా చర్యలు తీసుకోవాలన్నారు అదేవిధంగా పోలీస్ శాఖ భద్రత ఏర్పాట్లు కల్పించాలని కట్టుదిట్టమైన భద్రతతో ప్రశ్నాపత్రాలను తరలించాలని అన్నారు. జిల్లా విద్యాశాఖ ఇంటర్మీడియట్ అధికారులు పరీక్షలకు కావాల్సిన సిబ్బందిని నియమించుకుని ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని అన్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి పరీక్షల కోసం వచ్చే విద్యార్థుల కోసం బస్సుల ను ఏర్పాటు చేయాలని అవసరమైతే కొంత కాలంగా సమయం ముందుగానే పరీక్షా కేంద్రానికి చేరేటట్లు చూడాలని అన్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు పరీక్షల నిర్వహణ ఉన్నందున నిరంతర విద్యుత్ సౌకర్యం ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రశ్నాపత్రాలను తరలించేందుకు పోస్టల్ డిపార్ట్మెంట్ తగిన ఏర్పాటు చేయాలని అన్నారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున పోలీస్ సిబ్బంది వివిధ ప్రాంతాలలో విధులు నిర్వహిస్తుండడం జరుగుతోందని అవసరమైనంత మేరకు పోలీసు సేవలను ఉపయోగించుకోవాలని ఏ ఎస్ పి ఆరిపుల్ల అన్నారు. ఈ సమన్వయ సమావేశంలో డిఆర్ఓ తో పాటు ఆర్ ఐ ఒ. సయ్యద్ మౌలా, జిల్లా విద్యాశాఖ అధికారి దేవరాజులు, వైద్య శాఖ నుంచి డాక్టర్ శిరీష, విద్యుత్ అధికారి కేశవులు, ఆర్టీసీ అధికారి మొగులీశ్వర్, పోస్టల్ అధికారి భాస్కర్, కలెక్టరేట్ సి సూపరిండెంట్ గుణశేఖరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చారిత్రక నేపథ్యానికి ఆనవాళ్లు జాతరలు

చిత్తూరు పార్లమెంట్ టిడిపి అభ్యర్థి దగ్గుమళ్ళ ప్రసాద్ రావు

విశాలాంధ్ర -చిత్తూరు :చారిత్రక నేపథ్యానికి ఆనవాళ్లు జాతరలు అని ఎన్డీఏ కూటమి చిత్తూరు పార్లమెంటు అభ్యర్థి దగ్గుమళ్ళ ప్రసాదరావు పేర్కొన్నారుచిత్తూరులో జరుగుతున్న నడివీధి గంగమ్మ జాతర సందర్భంగా అమ్మవారిని దర్శించుకుని ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు . ఈ సందర్భంగా ప్రసాదరావు మాట్లాడుతూ భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలతో పాటు ఆచార వ్యవహారాలను మేళవింపు చేస్తూ చిత్తూరులో నడివీధి గంగ జాతరను జరుపుకోవడం మన సనాతన ధర్మాన్ని ఆవిష్కృతం చేసుకున్నట్లువుతోం దన్నారు.ఇలాంటి జాతరలు భవిష్యత్తరాలకు దిక్సూచిగా నిలుస్తాయనడంలో సందేహం లేదని ఆయన చెప్పారు. గంగమ్మ తల్లి కృపాకటాక్షాలతో దేశం, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని కోరుకున్నానని తెలియజేశారు. చిత్తూరులో నడివీధి గంగమ్మ జాతరను అనాదిగా నిర్వహిస్తున్న గంగ జాతర వంశపారంపర్య ధర్మకర్తమాజీ ఎమ్మెల్యే సీకే బాబు ఆధునిక యుగానికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నారని ప్రసాదరావు అన్నారు. ఈసందర్భంగా మరోసారి చిత్తూరు పార్లమెంటు ప్రజలందరికీ గంగ జాతర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త మాజీ ఎమ్మెల్యే సీకే బాబు తనయుడు సాయి కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నిఘంటువులు పంపిణీ

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: ఆధునిక పోటీ ప్రపంచంలో అవకాశాలను అందిపు చ్చుకోవాలంటే బహు భాషా ప్రావీణ్యత కలిగి ఉండటం చాలా ముఖ్యమని భావించి, ఈరోజు కొందరు పేద విద్యార్థులకు నిఘంటువులు పంపిణీ చేసినట్లు తెలుగుదేశం పార్టీ బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు పేర్కొన్నారు. బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని ఉమేష్ రావు ఆధ్వర్యంలో స్థానిక జయరాం రావు వీధిలోని కొత్తకోనేరు యస్టీ కాలనీకి చెందిన విద్యార్థినీ విద్యార్థులకు త్రిభాషా నిఘంటువులు పంపిణీ చేశారు.(ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి పురపాలక సంఘం, 18 వ వార్డు మాజీ కౌన్సిలర్ షేక్ మహబూబ్ బాషా, తెలుగుదేశం పార్టీ మైనారిటీ విభాగం నాయకులు సయ్యద్ చాంద్ బాషా, షేక్ హబీబ్, షేక్ రియాజ్, ప్రొఫెషనల్ విభాగం తిరుపతి పార్లమెంటు నాయకుడు గాజుల భగత్, 18 వ వార్డు ప్రధాన కార్యదర్శి తుపాకుల ప్రసాద్, 52 వ బూత్ కన్వీనర్ షేక్ జిలానీ, గులాం అహ్మద్ ఫరూఖీ, తెలుగుదేశం పార్టీ నాయీ బ్రాహ్మణ సాధికార సమితి తిరుపతి పార్లమెంటు సోషల్ మీడియా కన్వీనర్ కోట చంద్రశేఖర్, కృష్ణమూర్తి, శివ, సుబ్బరత్నమ్మ, మారెమ్మ, చెంచమ్మ పాల్గొన్నారు.

నా బిడ్డను చంపేశారు

దోషులపై చర్యలు తీసుకోండి-తలారి పల్లి వాసి పార్వతి

విశాలాంధ్ర – పాకాల : తన బిడ్డను చంపేశారని దోషులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని పాకాల మండలం ఇరంగారిపల్లి గ్రామపంచాయతీ తలారి పలికి చెందిన పార్వతి బుధవారం సాయంత్రం పాకాల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. దీనికి సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. సోమవారం ఉదయం పాకాల ఎ చిత్తూరు రైల్వే మార్గంలో ఉట్ల వారి పల్లె గ్రామ సమీపంలో రైలు పట్టాలపై గుర్తుతెలియని యువకుడి మృతదేహం ఉందగా గుర్తించిన రైల్వే పోలీసులు కేసు నమోదు చేసి మృతదేహాన్ని చిత్తూరు ప్రభుత్వాసుపత్రికి తరలించి మార్చురీ లో ఉంచారు . ఆయితే ఈ మృతదేహం మండలంలోని ఇరంగారి పల్లె పల్లి గ్రామపంచాయతీ తలారిపల్లికి చెందిన పార్వతి కుమారుడు మురళీగా బుధవారం మధ్యాహ్నం గుర్తించారు. మురళికి అదే గ్రామానికి చెందిన ముస్లిం మైనర్ బాలికతో ప్రేమ వ్యవహారం కొనసాగింది. ఐదు రోజుల క్రితం బాలిక తల్లిదండ్రులు అతడిపై పాకాల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. బాలిక మైనర్ కావడంతో గ్రామస్తులు , పోలీసులు ఇరువురికి నచ్చజెప్పి రాజీ కుదిర్చారు. ఈ నేపథ్యంలో మురళి మృతి చెందడంతో .అతని తల్లి తన బిడ్డ ఆత్మహత్య చేసుకునే అంత పిరికివాడు కాదని అతడిని చంపి రైలు పట్టాలపై పడవేసి ఉంటారని వారిపై కఠిన చర్యలు తీసుకో వాలని పోలీసులను కోరారు. అంతకు మునుపే బాలిక గ్రామంలోతమపై దాడి చేస్తారనే భయంతో తన తల్లిదండ్రులతో కలిసి పోలీస్ స్టేషన్ కు చేరుకుంది. తలారిపల్లి వాసులు వందల సంఖ్యలో పోలీస్ స్టేషన్ కు చేరుకోవడంతో పోలీస్ స్టేషన్ ఆవరణలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. సిఐ రాజగోపాల్ మృతుడి తల్లి , బంధువులతో మాట్లాడారు. పోస్టుమార్టం నివేదిక వచ్చిన తర్వాత దానిని పరిశీలించిన అనంతరం దీనిపై చర్యలు తీసుకుంటామని వారికి నచ్చజెప్పి వారిని శాంతింప చేశారు. దీంతో తలారిపల్లి వాసులు శాంతించి తమ గ్రామానికి వెళ్లారు. ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియడానికి మరికొంత సమయం పడుతుందని సి.ఐ రాజగోపాల్ తెలిపారు.

సర్టిఫికెట్ మంజూరుకై కలెక్టర్‌కి విన్నపం: ఎస్టియు

విశాలాంధ్ర – తిరుపతి: ఇటీవల జరిగిన సాధారణ ఎన్నికలలో ఉద్యోగ ఉపాధ్యాయులు విధులు నిర్వహించారు. పిఓ/ఏ పీ ఓ లకు రెండు రోజుల శిక్షణ తరగతులు మరియు మూడు రోజులు ఎన్నికల విధులు మొత్తం ఐదు రోజులకు డ్యూటీ సర్టిఫికెట్ మంజూరు చేయాలని అదేవిధంగా ఓ పి ఓలకు మూడు రోజులకు డ్యూటీ సర్టిఫికెట్ మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ప్రవీణ్ కుమార్ ఎస్టియు తిరుపతి జిల్లా శాఖ వినతి పత్రం ఇవ్వడం జరిగింది .ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ. జగన్నాథం, జిల్లా ఆర్థిక కార్యదర్శి కఠారి మోహన్ రెడ్డి, నాయకులు రామాంజనేయులు, పి. శ్రీనివాసులు, వాసు, కె.శ్రీనివాసులు, ఆయన పేరేమి మురళీ మోహన్, టి .శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

పెట్రోలును బాటిళ్లలో నింపి ఇవ్వరాదు:తహశీల్దార్

విశాలాంధ్ర – రామకుప్పం : మండల పరిధిలోని పెట్రోలు బంకుల యజమానులు పెట్రోల్ మరియు డీజిల్ ను ప్లాస్టిక్ మరియు ఇతర బాటిళ్లలో నింపి వినియోగదారులకు సరఫరా చేయరాదని తహసీల్దార్ శ్రీధర్ బుధ వారం పెట్రోలు బంకు యజమాన్యానికి ఆదేశాలు జారీచేశారు.

సూర్యప్రభ వాహనంపై గోవిందరాజస్వామి కటాక్షం

విశాలాంధ్ర - తిరుపతి: తిరుపతి శ్రీ గోవిందరాజస్వామి బ్రహ్మోత్సవాల్లో ఏడో రోజైన బుధవారం ఉదయం 7 గంటలకు గోవింద రాజస్వామివారు సూర్యప్రభ వాహనంపై భక్తులను కటాక్షించారు. భక్తజన బృందాల చెక్కభజనలు, కోలాటాలు, మంంగళవాయిద్యాల నడుమ వాహన సేవ సాగింది. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి స్వామివారిని దర్శించు చుకున్నారు.
సూర్యుడు తేజోనిధి, సకలరోగ నివారకుడు, ప్రకృతికి చైతన్యప్రదాత. వర్షాలు, వాటివల్ల పెరిగే సస్యాలు, చంద్రుడు, అతని వల్ల పెరిగే ఓషధులు మొదలైనవన్నీ సూర్యతేజం వల్లనే వెలుగొం దుతున్నాయి. అట్టి సూర్యప్రభను అధిష్ఠించి స్వామి ఊరేగడం ఆనందదాయకం. అనంతరం ఉదయం 9.30 నుండి 10.30 గంటల వరకు శ్రీభు సమేత గోవిందరా జస్వామివారికి స్నపనతిరుమంజనం వేడుకగా నిర్వహించారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, కొబ్బరినీళ్ళు, చందనంతో అభిషేకం చేశారు. రాత్రి 7 గంటలకు చంద్రప్రభ వాహనంపై స్వామివారు భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు. వాహన సేవలో తిరుమల శ్రీశ్రీశ్రీ పెద్దజీయర్ స్వామి, శ్రీశ్రీశ్రీ చిన్నజీయర్‌స్వామి, ఆలయ డెప్యూటీ ఈవో శ్రీమతి శాంతి, సూపరింటెండెంట్ శ్రీ మోహన్ రావు, ఇతర అధికారులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.మే 23న రథోత్సవం:శ్రీ గోవిందరాజస్వామివారి బ్రహ్మోత్సవాల్లో ఎనిమిదో రోజైన గురువారం రథోత్సవం వైభవంగా జరుగనుంది. ఉదయం 6.35 గంటల నుండి రథంపై ఆలయ నాలుగు మాడ వీధుల్లో విహరించి భక్తులకు దర్శనమిస్తారు. రాత్రి 7 గంటలకు అశ్వవా హనంపై స్వామివారు విహరించి భక్తులను కటాక్షించనున్నారు.

తూపల్లె జనార్ధనకు పిహెచ్‌డి ప్రధానం

విశాలాంధ్ర - తిరుపతి: శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం భూగోళ శాస్త్ర పరిశోధక విద్యార్థి టి. జనార్దన్‌కు డాక్టరేట్ డిగ్రీ ప్రధానం చేసినట్లు యూనివర్సిటీ పరీక్షల విభాగపు నియంత్రణాధికారి ఎం. దామ్లా నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు .చిత్తూరు జిల్లా మునిసిపల్ పట్టణాల మురికివాడలపై అధ్యయనం- సామాజిక, ఆర్థిక సర్వే ఆంధ్రప్రదేశ్. అనే అంశంపై డాక్టర్ వై. సుజాత పర్యవేక్షణలో జనార్దన్ తన సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఇది వరలో ఆయన తిరుపతి కార్పోరేషన్ లో మురికివాడలపై ప్రపంచీకరణ ప్రభావం. మరియు మురికివాడల ప్రజలకు ఆర్థిక వెసులుబాటు లేకపోవడానికి గల కారణాలపై అధ్యయనం అనే అంశాలపై,, రెండు జర్నల్స్ లో వ్యాసాలు ప్రచురించారు. ఇండియన్ సైన్స్ కాంగ్రెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎస్. వి. యూనివర్సిటీ సైన్స్ కమ్యూనికేషన్ పై నిర్వహించిన సెమినార్ లో పాల్గొన్నారు. ఇటీవల బెంగళూరు విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో నిర్వహించిన 12వ అంతర్జాతీయ యూజిట్ సమ్మేళనంలో, డైనమిక్స్ ఇన్ అర్బన్ స్లమ్స్ తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ పై అధ్యయనం అనే అంశంపై పరిశోధనా పత్రాన్ని సమర్పించారు. 25 సంవత్సరాల పైగా జర్నలిస్టుగా అనుభవం కలిగిన టి. జనార్దన్ కు డాక్టరేట్ డిగ్రీ పొందడం పట్ల పలువురు మిత్రులు, శ్రేయోభిలాషులు అభినందించారు. ఎస్వీ యూనివర్సిటీ జనార్దన్ కి డాక్టరేట్ అందించడంపై సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కే.నారాయణ, రాష్ట్ర కార్యదర్శి కే రామకృష్ణ, హరినాథ్ రెడ్డి, రామానాయుడు, జిల్లా కార్యదర్శి మురళి, చిత్తూరు జిల్లా కార్యదర్శి నాగరాజు, ఏపీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ ప్రసాద్, నరేంద్ర, రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రసాద్ , ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిన్నం పెంచలయ్య, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివారెడ్డి, పలువురు ప్రజా సంఘాల నాయకులు, జర్నలిస్టులు అభినందనలు తెలియజేశారు.

ఏపిఆర్ సెట్ -2023-24 ఫలితాల విడుదల

విశాలాంధ్ర - తిరుపతి: ఆంధ్రప్రదేశ్ ఉన్నతవిద్యామండలి ఆధ్వర్యంలో శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం ఏ పి ఆర్ సెట్ -2023-24 ను మే నెల 2 వ తేది నుంచి 5 వ తేది వరకు నిర్వహించిన విషయం విదితమే. ఈ సెట్ ఫలితాలను ఈ రోజు సాయంత్రం (బుధవారం)3 గంటలకు యస్వీయూ ఉపకులపతి ఆచార్య వి. శ్రీకాంత్ రెడ్డి విడుదల చేశారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏ పి ఆర్ సెట్ -2023-24 మొత్తం 64 సబ్జెక్టులలో నిర్వహించడం జరిగిందని, మొత్తం 10050 మంది దరఖాస్తు చేసుకోగా , 8651 మంది హాజరయ్యారని, వారిలో 4352 మంది ఉత్తీర్ణత సాధించారని, వారిలో పురుషులు 2226 , స్త్రీలు 2126 వున్నారని తెలిపారు.యస్వీయూకు రీ సెట్ - 2023-24 నిర్వహణ బాధ్యతలు అప్పగించిన ఉన్నతవిద్య మండలి వారికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. విజయవంతంగా సెట్ నిర్వహణ చేసిన కన్వీనర్ ఆచార్య దేవప్రసాద్ రాజు ను అభినందించారు.ఏ పి ఆర్ సెట్ - 2023-24 కన్వీనర్ ఆచార్య దేవప్రసాద రాజు మాట్లాడుతూ , వివిధ విశ్వవిద్యాలయాల్లో ఖాళీగా వున్న 2728 పిహెచ్ .డి. సీట్లకు గాను ఏ పి ఆర్ సెట్- 2023-24 నిర్వహించామని, ఎంట్రన్స్ లో ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులకు జూన్ 10 తర్వాత ఇంటర్వ్యూలు నిర్వహించి ర్యాంకులు ప్రకటిస్తామని తెలిపారు. ఫలితాలను %https://cets. apsche. ap.gov.in%. వెబిసైట్లో చూడవచ్చని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆచార్య కిశోర్ ,ఆచార్య కుమారస్వామి , ఆచార్య కుసుమహరినాథ్ , కామేష్ , నాగభూషణం, సుకుమార్ డా? సునీల్ కుమార్ పాల్గొన్నారు.

స్విమ్స్ - ఎండోక్రైనాలజి విభాగం అసోసియేట్ ప్రొ॥గాయత్రికి ప్రతిష్టాత్మకమైన ఫెలోషిప్ అవార్డు

విశాలాంధ్ర - తిరుపతి: స్విమ్స్ డిపార్ట్మెంట్ ఆఫ్ ఎండోక్రైనాలజి అసోసియేట్ ప్రొ॥ డా. గాయత్రి అమెరికన్ అసోసియేషన్ ఆఫ్ క్లినికల్ ఎండోక్రినాలజి ప్రతిష్టాత్మకమైన ఫెలోషిప్ అకాడమిక్ ఎక్సలెన్స్‌ను అవార్డు" అందుకున్నట్లు మెడికల్ సూపరింటెండెంట్ డా.రామ్ తెలియజేశారు. డిపార్ట్ మెంట్ ఆఫ్ ఎండోక్రైనాలజి అసోసియేట్ ప్రొ॥ డా. గాయత్రి మాట్లాడుతూ... తాను మే 11న లూసియానాలోని న్యూ ఓర్లీన్స్ నందు జరిగిన అమెరికన్ అసోసియేషన్ ఆఫ్ క్లినిక్ ఎండోక్రైనాలజిస్ట్స్ వార్షిక సదస్సులో పాల్గొని తాను అమెరికన్ అసోసియేషన్ ఆఫ్ క్లినికల్ ఎండోక్రైనాలజిస్ట్స్ ఫెలోషిప్‌ను అందుకున్నట్లు తెలియజేశారు. అవార్డు అందుకున్న డా. గాయత్రి స్విమ్స్ సంచాలకులు, ఉపకులపతి డా. ఆర్.వి. కుమారని మర్యాదపూర్వ కంగా కలిశారు. ఈ సందర్భంగా అవార్డు అందుకున్న డా. గాయత్రిని ఉద్దేశించి ఈ అవార్డును అందుకున్న ముగ్గురు భారతీయులలో స్విమ్స్ నుండి ఎండోక్రైనాలజి విభాగపు అసోసియేట ప్రొ॥ డా.గాయిత్రి ఉండటం అభినందనీ యమని, ఇలా ంటి అవార్డులను ఎన్నో అవార్డులను అందుకోవాలని తెలియజేశారు. డైరెక్టర్ చాంబర్ నందుడిపార్ట్మెంట్ఆఫ్ఎండోక్రైనాలజివిభాగాధిపతిడా॥అలోక్‌సచన్,వైద్యబృందంఅభినందించారు.

వైభవంగా శ్రీ పద్మావతి అమ్మవారి వసంతోత్సవాలు ప్రారంభం

- నేడు స్వర్ణరథోత్సవం

విశాలాంధ్ర - తిరుపతి: తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి వార్షిక వసంతోత్సవాలు బుధవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. మే 23న ఉదయం ఉదయం 7.45 గంటలకు స్వర్ణ రథోత్సవం కన్నులపండువగా జరుగనుంది. వసంత ఋతువులో మేషరాశిలో సూర్యుడు ఎక్కువ ప్రకాశవంతంగా ఉంటాడు. సూర్యకిరణాల వేడి వల్ల జీవులకు వ్యాధి బాధలు కలుగుతాయి. లోకమాత అయిన శ్రీ పద్మావతి అమ్మవారిని వసంతోత్సవాల ద్వారా ఆరాధించడం వల్ల శారీరక, మానసిక తాపాలు తొలగుతాయి.
వైభవంగా స్నపనతిరుమంజనం: వసంతోత్సవాల్లో భాగంగా ఉదయం సుప్రభాతంతో అమ్మవారిని మేల్కొలిపి సహస్రనామార్చన నిర్వహించారు. మధ్యాహ్నం 2 గంటలకు అమ్మవారి ఉత్సవర్లను ఆలయం నుండి శుక్రవారపు తోటకు ఊరేగింపుగా తీసుకెళ్లారు. 2.30 గంటల నుండి స్నపన తిరుమంజనం నిర్వహించారు. ఇందులో భాగంగా పసుపు, కుంకుమ, పాలు, పెరుగు, తేనె, చందనం, కొబ్బరినీళ్లతో అభిషేకం చేశారు. రాత్రి 7.30 నుండి 8.30 గంటల వరకు అమ్మవారిని ఆలయ నాలుగు మాడ వీధుల్లో ఊరేగించనున్నారు. ఈ సందర్భంగా అన్నమాచార్య ప్రాజెక్టు ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక సంగీత కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈవో శ్రీ గోవింద రాజన్, ఆలయ అర్చకులు శ్రీ బాబుస్వామి, సూపరింటెండెంట్ శ్రీ శేషగిరి, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ గణేష్, విశేషసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

23 నుండి 29వ తేదీ వరకు అన్నమయ్య 616వ జయంతి ఉత్సవాలు

విశాలాంధ్ర - తిరుపతి: పదకవితా పితామహుడు శ్రీ తాళ్లపాక అన్నమాచార్యులవారి 616వ జయంతి ఉత్సవాలు మే 23 నుండి 29వ తేదీ వరకు అన్నమయ్య జన్మస్థలమైన తాళ్లపాకలోని ధ్యానమందిరం, 108 అడుగుల అన్నమయ్య విగ్రహం వద్ద, తిరుపతిలోని అన్నమాచార్య కళామందిరంలో జరుగనున్నాయి. ఇందులో భాగంగా మే 23వ తేదీన తాళ్లపాకలోని ధ్యానమందిరం వద్ద ఉదయం 10.30 గంటలకు శ్రీవారి కల్యాణం నిర్వహిస్తారు.
తాళ్లపాకలో..: మే 23 నుండి 25వ తేదీ వరకు సాయంత్రం 6 నుండి రాత్రి 8 గంటల వరకు తాళ్లపాకలోని ధ్యానమందిరం వద్ద, 108 అడుగుల అన్నమయ్య విగ్రహం వద్ద భక్తి సంగీత, నృత్య కార్యక్రమాలు నిర్వహిస్తారు.
తిరుపతిలో..: తిరుపతి అన్నమాచార్య కళామందిరంలో మే 24 నుండి 29వ తేదీ వరకు ఉదయం 10.30 నుండి మధ్యాహ్నం 1.00 గంట వరకు సాహితీ సదస్సులు నిర్వహిస్తారు. మే 23 నుండి 29వ తేదీ వరకు ఉదయం, సాయంత్రం వేళల్లో ప్రముఖ కళాకారులతో సంగీత, నృత్య కార్యక్రమాలు నిర్వహించనున్నారు.